రీల్స్ చేస్తూ.. చైతన్యం కలిగిస్తూ

'పరవాణి'తో యువ వైద్యుల అవగాహన

వైద్య సేవలంటే ఆసుపత్రి గదులు, రోగుల పరీక్షలు, చికిత్సలకే పరిమితం కావాల్సిన అవసరంలేదని కొందరు యువ వైద్యులు నిరూపిస్తున్నారు. ఇన్‌స్టా, ఫేస్‌బుక్, యూట్యూబ్, వాట్సప్ వంటి సామాజిక మాధ్యమాల ద్వారా ప్రజలకు ఆరోగ్యంపై అవగాహన కల్పిస్తున్నారు. రీల్స్, షార్ట్ వీడియోల ద్వారా క్లిష్టమైన వైద్య విషయాలను సైతం సామాన్యులకు అర్థమయ్యే రీతిలో వివరిస్తున్నారు. వ్యాధుల ప్రారంభ దశలోనే గుర్తించేలా కుటుంబ సభ్యులందరినీ చైతన్యపరచడం వీరి ప్రధాన లక్ష్యం.

ఖమ్మం వైద్యవిభాగం, న్యూస్‌టుడే

పిల్లల జీవనశైలిపై దృష్టి

ఏడాది క్రితం ఇన్‌స్టాగ్రామ్, యూట్యూబ్ ద్వారా పిల్లల వ్యాధులు, వారి ఆరోగ్యానికి సంబంధించిన అంశాలపై అవగాహన కల్పించడం ప్రారంభించా. ప్రస్తుతం 10.60 లక్షల మంది ఫాలోవర్స్ ఉన్నారు. ప్రారంభ దశలో రీల్స్ వీడియోలు చేయడం మొదలుపెట్టి, స్పందన రావడంతో కొనసాగిస్తున్నా. ఉత్తరాది రాష్ట్రాల వైద్యులు చేస్తున్న ప్రయత్నాలు గమనించి నేనూ రీల్స్ చేస్తున్నా. పిల్లల సమస్యలే కాకుండా జీవనశైలి, బరువు తగ్గడం వంటి అంశాలపై అవగాహన కల్పిస్తున్నా.

డా.యాలమూడి గౌతమ్, పీడియాట్రీషియన్

మహిళలకు సంబంధించి..

మహిళలు వారి ఆరోగ్య సమస్యలను బయటకు చెప్పుకోవడానికి చాలా సందర్భాల్లో ఇష్టపడరు. దీంతో సమస్య ముదిరే అవకాశం ఉంటుంది. ఈ పరిస్థితి మార్చాలనే ఒక చిన్న ప్రయత్నంగా రీల్స్ చేయడం ప్రారంభించా.. ఫాలోవర్స్ నుంచి వచ్చిన స్పందన చూసి దానిని కొనసాగిస్తున్నా. ఆరోగ్య సమస్యలు ఎదురైనప్పుడు వ్యక్తిగతంగా కాకుండా వారి కుటుంబ సభ్యులకు కూడా అవగాహన కలిగి ఉండాలన్నదే నా ఉద్దేశం.. ఇప్పటివరకు 1.16 లక్షల మంది ఫాలోవర్స్ ఉన్నారు. వైద్య చికిత్సలపై అందరిని చైతన్యపరిచే ప్రయత్నం చేస్తున్నా.

డా. జి.ఆర్.గ్రీష్మ, గైనకాలజిస్ట్

హానికర అలవాట్లను అడ్డుకునేలా..

పొగ, మద్యం తాగడం వంటి అలవాట్లను కొనసాగిస్తే ఊపిరితిత్తులపై తీవ్ర ప్రభావం చూపుతాయి. మద్యం మానేసిన వారిని సైతం ఆరోగ్య సమస్యలు చుట్టుముట్టే ప్రమాదముంది. ముందస్తు వైద్య పరీక్షలతో సంబంధిత ప్రాణాంతక వ్యాధులను నివారించవచ్చు. చికిత్స కోసం వచ్చే బాధితులకు అన్నీ వివరిస్తాం. సామాజిక మాధ్యమాల ద్వారా ప్రతి ఒక్కరిని అప్రమత్తం చేసే అవకాశముంది. ఇన్‌స్టా వేదికగా కొన్ని నెలల క్రితం చేసిన ప్రయత్నానికి వేల మంది నుంచి స్పందన లభించడంతో తీరిక సమయాల్లో రీల్స్ చేస్తున్నా.

డా. కాట్రగడ్డ యమున, పల్మనాలజిస్ట్

రహదారి మధ్యలో స్తంభం



తిరుమలాయపాలెం మండలంలోని జల్లేపల్లి నుంచి గోపాలపురం వరకు రెండు వరుసల రహదారి పనులను గుత్తేదారులు నత్తనడకన ఇష్టానుసారంగా నిర్వహిస్తున్నారు. కేశ్వాపురం-శివాపురం రెడ్డి గూడెం గ్రామాల మధ్య గతంలో అమర్చిన విద్యుత్ స్తంభం అడ్డుగా ఉంది. దానిని తొలగించకుండానే పనులు కొనసాగిస్తున్నారు. ఇటీవల ఒకవైపు కంకర కూడా పోయించారు. విద్యుత్ శాఖ అధికారులు ఇకనైనా స్పందించి మరో ప్రదేశానికి మార్చాల్సి మరి.

– న్యూస్‌టుడే, తిరుమలాయపాలెం

భూమి లేకున్నా రైతు భరోసా.. అడవులకూ రుణాలు

ఈనాడు, ఖమ్మం

ఉమ్మడి ఖమ్మం జిల్లాలో అక్రమ పోడు పట్టాలపై నిర్ణయం తీసుకోవడానికి అధికారులు తర్జనభర్జన పడుతున్నారు. భూమి లేనివారు, పోడుకు గురికాని ఏపుగా పెరిగిన అటవీ ప్రాంతాలపైన పట్టాలు జారీ కావడంతో వాటి ద్వారా రైతుబంధు (భరోసా), బీమా, ఇతర సంక్షేమ పథకాల ద్వారా అనర్హులు ఏటా రూ.కోట్లు కాజేస్తున్నారు. సకీలీల బ్యాంకుల్లో రుణాలు పొందారు. ఎక్కువ సంఖ్యలో పట్టాలు ఉండటంతో అటవీ శాఖ అధికారులు తలలు పట్టుకుంటున్నారు. విచారణ నివేదికను ప్రభుత్వానికి అందించి నిర్ణయం కోసం వేచిచూస్తున్నారు.

ఖమ్మం జిల్లాలో సంక్షేమ పథకాల లబ్ధి వివరాలు ఇలా..

అక్రమ పట్టాలు	సంఖ్య
ఒకేభూమిపై ఇద్దరిపేర్లు	365
మామిడితోట	18
నిండుగా చెట్లున్న అడవి	01
అటవీశాఖ ప్లాంటేషన్	296

46.89 శాతం మంది మాత్రమే అర్హులు

◆ భద్రాద్రి జిల్లా పరిధిలో 56,388, ఖమ్మం జిల్లా పరిధిలో 12,154 మంది పోడు పట్టాల కోసం దరఖాస్తు చేసుకోగా, 2009, 2022లో అప్పటి ప్రభుత్వాలు అటవీ హక్కుల చట్టం కింద (ఆర్‌ఓఎఫ్‌ఆర్) పట్టాలు జారీ చేశాయి. వీటిపై ఇటీవల అంతర్గతంగా విచారణ జరిపిన జిల్లా అటవీ శాఖ అధికారులు జిల్లాల వారీగా నివేదిక రూపొందించి ఉన్నతాధికారులకు నివేదించారు.

◆ ఉమ్మడి జిల్లాలో 36,434 మంది 2005 తర్వాతనే అడవులను నరికి పోడు చేసుకున్నట్లు గుర్తించారు. అంటే ఆర్‌ఓఎఫ్ఆర్ పట్టాలు పొందడానికి అర్హత ఉన్నవారు 32,145 మంది మాత్రమే. మొత్తం సంఖ్యలో 35,206 మందికి పట్టాలు ఇవ్వడానికి జిల్లా అటవీ శాఖ అధికారులు ఎలాంటి సిఫార్సు చేయలేదని తేల్చారు.

17,808 ఎకరాలకు అనవసర లబ్ధి

● ఇళ్లు, ఇళ్ల స్థలాలు, గ్రామాల్లో ఇంటి వెనక పెరటి స్థలానికి పట్టాలు ఇచ్చారు. వాస్తవంగా సాగయ్యే భూమి కంటే ఎక్కువ మొత్తానికి రైతుబంధు(భరోసా) నిధులు విడుదలవుతున్నాయి.

● 2009లో ఆర్‌ఓఎఫ్‌ఆర్ పట్టాలు పొందిన భూముల్లో కొన్నింటికి 2022లోనూ మళ్లీ పట్టాలు ఇచ్చారు. ఒక సర్వే నంబరులోని భూమిపై ఇద్దరి పేర్లు ఉన్నాయి. వారిద్దరికీ రైతుభరోసా నిధులు జమ అవుతున్నాయి.

● 2022 నుంచి ఇప్పటి వరకు పోడు పట్టాలపై పెట్టుబడి సాయం కింద ఐదు సార్లు రైతుబంధు (భరోసా) నిధులు విడుదలకాగా.. రూ.44.50 కోట్ల మేర అనర్హుల బ్యాంకు ఖాతాల్లో జమైనట్లు తెలుస్తోంది.

● ఉమ్మడి ఖమ్మం జిల్లాలో ఒకే భూమిపై ఇద్దరి పేర్లు ఉండటం, అడవి, ప్లాంటేషన్ భూములకు సంబంధించి సుమారు 5,088 మందికి 17,808 ఎకరాలకు ఆర్‌ఓఎఫ్‌ఆర్ పట్టాలు జారీ చేసినట్లు అటవీ శాఖ క్షేత్ర స్థాయి తనిఖీలో వెల్లడైంది.

విచారణ చేస్తున్నాం: దివాకర టీఎస్, కలెక్టర్

ప్రస్తుతం కొన్ని పట్టాలపై ఫిర్యాదుల రావడంతో విచారిస్తున్నాం. అక్రమంగా జారీ చేసిన పట్టాలపై అటవీ శాఖ క్షేత్రస్థాయిలో విచారించి రూపొందించిన నివేదిక నా దృష్టికి రాలేదు.

పొలాలకు సాగునీరు అందాలి.. పంటలు బాగా పండాలి.. అన్న ఉదాత్త లక్ష్యంతో గతంలో రైతులు కాలువలకు భూములు ఇస్తే.. నేడు కొందరు ఆ కాలువలనే కబ్జా చేస్తున్నారు. మధిర మండలం ఆత్కూరు గ్రామంలో సర్వే నంబరు 228/ఆ/6లో ఎకరం మేర భూమిని కాలువకు ప్రభుత్వం తీసుకుంది. దీని ద్వారా రైతులకు గతంలో సాగునీరు సమృద్ధిగా అందింది. ప్రస్తుతం ఆ కాలువను కొందరు ఆక్రమిస్తున్నారు. తెలంగాణ, ఆంధ్రాకు సరిహద్దులో ఆత్కూరు గ్రామం ఉండటంతో ఇక్కడి భూములకు బాగా విలువ పెరిగింది. ప్రధాన రహదారి పక్కన ఎకరం భూమి రూ. కోటి వరకు పలుకుతోంది. దీంతో కాల్వ భూమినీ అక్రమార్కులు వదలడంలేదు.

మధిర గ్రామీణం, న్యూస్‌టుడే

యథేచ్ఛగా కాల్వల కబ్జా

నిఘా

తునికిపాడు రోడ్డులో కాలువను ఆక్రమించి నిర్మాణాలు

■ ఆత్కూరు- తునికిపాడు వెళ్లే రహదారిలో కాలువకు ఊటుకూరు మేజరు ద్వారా సాగునీరు అందుతుంది. ఇప్పుడు ఆ కాలువను ఆక్రమించి షెడ్లు, ఇళ్ల నిర్మాణాలు చేస్తున్నారు. అధికారులు దీనిపై దృష్టి సారించడంలేదు. ఇప్పటికైనా ఆక్రమణలను తొలగించి పంట కాలువను యథాస్థితికి తేవాలని పలువురు రైతులు కోరుతున్నారు.

■ ఆత్కూరు- మధిర ప్రధాన రహదారి నుంచి నాలుగో లైన్‌లో ఉన్న పంట కాలువ 60 అడుగులు ఉండాలి. కానీ ప్రస్తుతం అది ఆక్రమణకు గురై పది అడుగులకు కుంచించుకుపోయింది. దీనిని ఆక్రమించి పంట పొలాలు, భవనాలు ఏర్పాటు చేస్తున్నారు. దీంతో సాగు నీటి విడుదల సమయంలో సాగరు జలాలు రహదారులపైకి ప్రవహించి ప్రజలు, వాహనదారులు ఇబ్బందులు పడుతున్నారు.

సర్వే నిర్వహిస్తాం..

ఆత్కూరులో కాల్వలు ఆక్రమణలకు గురైన ప్రాంతాలను పరిశీలించి రెవెన్యూ, ఇరిగేషన్ శాఖల సంయుక్త సర్వే చేసి ఆక్రమణలు తొలగిస్తాం. పంటలకు సాగు నీరు అందించే కాలువలను ఆక్రమించే వారిపై చట్టరీత్యానూ చర్యలు చేపడతాం.

తహసీల్దార్ రాళ్లబండి రాంబాబు, నీటిపారుదల శాఖ డీఈ శ్రీనివాస్

కొత్త పింఛన్లకు 24,759 దరఖాస్తులు

★ ఆన్‌లైన్ పూర్తయినవి 22,139 ★ రేపటితో ముగుస్తున్న గడువు

ఖమ్మం కార్పొరేషన్, న్యూస్‌టుడే

సుదీర్ఘ కాలం తరువాత కొత్త పింఛన్లు మంజూరు చేసేందుకు ప్రభుత్వం గ్రీన్ సిగ్నల్ ఇచ్చిన నేపథ్యంలో పది రోజుల కాలంలోని పుర, నగరపాలకాలతో పాటు, మండల కేంద్రాలకు ఇప్పటి వరకు 24,759 దరఖాస్తులు అందాయి. మరో రెండు రోజులు మాత్రమే గడువున్న నేపథ్యంలో వీటి సంఖ్య 26 వేల వరకు చేరే అవకాశం ఉందని అధికారులు పేర్కొంటున్నారు. శనివారం సాయంత్రానికి వచ్చిన దరఖాస్తుల్లో 22,139 ఆన్‌లైన్ ప్రక్రియను అధికారులు పూర్తి చేశారు. అత్యధికంగా ఖమ్మం నగరపాలక సంస్థ నుంచి 4,657 దరఖాస్తులు రాగా, అతి తక్కువగా సత్తుపల్లి పురపాలకంలో 469 వచ్చాయి. ఎప్పటికప్పుడు వీటిని పరిశీలించి విచారణ పూర్తి చేయడంతో పాటు, అర్హులైన వారి దరఖాస్తులను ఆన్‌లైన్‌లో నమోదు చేస్తున్నట్లు అధికారులు పేర్కొంటున్నారు.

అవసరమైన ఏర్పాట్లు..

చేయూత పింఛన్ల కోసం కొత్తగా దరఖాస్తు చేసుకునేందుకు ప్రభుత్వం ఈ నెలాఖరు వరకు గడువు ఇచ్చిన నేపథ్యంలో సోమవారం భారీగా దరఖాస్తులు వచ్చే అవకాశం ఉందని అధికారులు పేర్కొంటున్నారు. కార్యాలయాల్లో ఇందుకు అవసరమైన ఏర్పాటు చేసుకోవాలని సిబ్బందికి సూచిస్తున్నారు. ఇదే సమయంలో ఆదివారం నాటికి ఇప్పటి వరకు వచ్చిన దరఖాస్తుల ఆన్‌లైన్ ప్రక్రియ పూర్తి చేయాలని ఆదేశించారు.

విభాగాల వారీగా వచ్చిన దరఖాస్తుల వివరాలు

వితంతు పింఛను: 12,110	ఒంటరి మహిళలు: 1,440	దివ్యాంగులు: 7,379
	నేత కార్మికులు: 94	కల్లు గీత కార్మికులు: 1,116

'సర్'పై అప్రమత్తంగా ఉండాలి: భట్టి

బోనకల్లు, చింతకాని, న్యూస్‌టుడే: ఓటర్ల జాబితా ప్రత్యేక సవరణపై పార్టీ బీఎల్‌ఏలు అప్రమత్తంగా ఉండాలని ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క అన్నారు. శనివారం రాత్రి జానకీపురంలో నిర్వహించిన బీఎల్ఏ, కాంగ్రెస్ పార్టీ ముఖ్య నేతల సమావేశంలో ఆయన మాట్లాడారు. గ్రామాల వారీగా ఎన్ని ఓట్లు రద్దు అయ్యాయి, ఎంత మందికి నోటీసులు ఇచ్చారనే అంశాలపై వారిని అడిగి తెలుసుకున్నారు. ముసాయిదా జాబితాను పరిశీలించి ఓట్లు రాని వారు ఇబ్బందులను పార్టీ నాయకులు చూడాలన్నారు. నోటీసులు వచ్చిన వారికి సంబంధించి ధ్రువీకరణ పత్రాలు చూపేలా పార్టీ నాయకత్వం ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. మండల కాంగ్రెస్ అధ్యక్షుడు కర్నాటి రామకోటేశ్వరరావు, పీసీసీ మాజీ సభ్యుడు కిషోర్‌కుమార్ పాల్గొన్నారు.

జానకీపురంలో కాంగ్రెస్ నాయకులు, బీఎల్ఏల సమావేశంలో మాట్లాడుతున్న భట్టి విక్రమార్క

● చింతకాని మండలం కొదుమూరు, లచ్చగూడెం, చింతకాని, నాగిలిగొండలో చేపట్టనున్న అభివృద్ధి పనులకు మంత్రి శంకుస్థాపన చేయనున్నారు. బోనకల్లు మండలం నారాయణపురం, కలకోట, మోటమర్రి, రాయన్నపేట, రాపల్లెలో జరుగు పలు అభివృద్ధి పనుల శంకుస్థాపన, ప్రారంభోత్సవాల్లో పాల్గొంటారని ఆయన వ్యక్తిగత కార్యదర్శి టి.భాస్కరశర్మ తెలిపారు.

అంగన్‌వాడీ కేంద్రాలకు ఉచిత విద్యుత్తు వెలుగులు

ఖమ్మం రోటరీనగర్, న్యూస్‌టుడే

చిన్నారుల భవిష్యత్తుకు బంగారు బాటలు వేయడంలో కీలక పాత్ర పోషిస్తున్న అంగన్‌వాడీ కేంద్రాలకు ఉచిత విద్యుత్తు సౌకర్యం కల్పిస్తున్నారు. ప్రభుత్వ ఆదేశాలతో టీజీఎన్పీడీసీఎల్ ఆధ్వర్యంలో జిల్లాలోని 1,056 కేంద్రాలకు విద్యుత్తు కనెక్షన్లు ఏర్పాటు చేశారు.

◆ కేంద్రాల్లో చిన్నారులకు మెరుగైన విద్యా వాతావరణం కల్పించడంతోపాటు, ప్రీస్కూల్, ఆటలు, అభ్యసన, పోషకాహార పంపిణీ, ఆరోగ్య పరిరక్షణ వంటి కార్యక్రమాలు సజావుగా నిర్వహించేందుకు విద్యుత్తు సౌకర్యం ఎంతో దోహదపడుతుంది. విద్యుత్తు కనెక్షన్ అందుబాటులోకి రావడంతో పంకాలు, లైట్లు, టీవీలు, తాగునీటి మోటార్లు వినియోగించుకునే అవకాశం ఏర్పడింది.

విద్యుత్తు మీటరు ఏర్పాటు చేసిన కొణిజర్ల మండలం బస్వాపురం అంగన్‌వాడీ కేంద్రం

చిన్నారుల సంక్షేమం, విద్య, ఆరోగ్యానికి ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యం ఇస్తోంది. అంగన్‌వాడీ కేంద్రాలకు ఉచిత విద్యుత్తు సౌకర్యం కల్పించడాన్ని సామాజిక బాధ్యతగా భావిస్తోంది. ఇందులో భాగంగా ప్రతి అంగన్‌వాడీ కేంద్రం విద్యుత్తు వెలుగులతో కళకళలాడేలా అవసరమైన చర్యలు చేపడుతున్నాం.

శ్రీనివాసాచారి, ఎస్ఈ

పరుగులో డీవైఎస్ఓ ప్రథమం

సందర్భం ఏదైనా.. ఎప్పుడు పరుగు నిర్వహించినా అది 2కె, 3కె ఏదైనా డీవైఎస్ఓ సునీల్‌రెడ్డి అందరికన్నా ముందే ఉంటారు. జాతీయ క్రీడా దినోత్సవం సందర్భంగా శనివారం ఖమ్మం స్టేడియం నుంచి 2కె రన్ నిర్వహించారు. ఇందులో యువ క్రీడాకారులు, చిన్నారులతో పరుగు తీసిన డీవైఎస్ఓ సునీల్‌రెడ్డి అందరికంటే ముందే లక్ష్యాన్ని చేరుకున్నారు. శిక్షకులు, అధికారులు, క్రీడా సంఘాల ప్రతినిధులు, క్రీడాకారులు పరుగులో పాల్గొన్నారు. కొందరు కొద్ది దూరం వచ్చి ఆగిపోగా మరికొంతమంది బైక్‌లపై వచ్చారు. డీవైఎస్ఓ ఎప్పటిలాగే జెండా ఊపి పరుగు ప్రారంభించారు. ముందుగానే లక్ష్యాన్ని చేరారు.

– ఖమ్మం క్రీడలు, న్యూస్‌టుడే

అభివృద్ధి పనుల్లో నాణ్యత పాటించండి: మంత్రి తుమ్మల

శంకుస్థాపన చేస్తున్న మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, చిత్రంలో పువ్వాళ్ల దుర్గాప్రసాద్, ఖాదర్‌బాబా తదితరులు

ఖమ్మం కమాన్‌బజార్, న్యూస్‌టుడే: నగరంలో చేపట్టిన అభివృద్ధి పనులను నాణ్యతతో పూర్తి చేయాలని రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అధికారులను ఆదేశించారు. ఖమ్మం నగరపాలక సంస్థ పరిధి 42వ డివిజన్‌లో రూ.95.50 లక్షలతో చేపట్టనున్న రహదారులు, సీసీ డ్రెయిన్ల నిర్మాణ పనులకు శనివారం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రభుత్వ నిధులను పారదర్శకంగా వినియోగించుకోవాల్సిన అవసరం ఉందని అభిప్రాయపడ్డారు. ప్రజలకు అవసరమైన మౌలిక సదుపాయాల కల్పనకు అన్ని చర్యలు తీసుకుంటున్నామని అన్నారు. అభివృద్ధిని వేగవంతం చేసి నగరంలో విశాల రహదారులు, సౌకర్యాలను మెరుగుపరచనున్నట్లు స్పష్టం చేశారు. ప్రతీ ఒక్కరూ పరిశుభ్రతకు ప్రాధాన్యం ఇస్తూ ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సుడా ఛైర్మన్ పువ్వాళ్ల దుర్గాప్రసాద్, గ్రంథాలయ సంస్థ ఛైర్మన్ ఎండీ ఖాదర్ బాబా, ఆర్డీఓ శ్రీనివాస్, మాజీ ఎమ్మెల్సీ బాలసాని లక్ష్మీనారాయణ, మాజీ కార్పొరేటర్ విజయ, కమర్తపు మురళి, మున్సిపల్ ఇంజినీర్లు పాల్గొన్నారు.

పర్యాటక, క్రీడా ప్రగతిపై మంత్రి సమీక్ష

ఖమ్మం క్రీడలు, న్యూస్‌టుడే: ఉమ్మడి ఖమ్మం జిల్లాలో కొనసాగుతున్న పర్యాటక, క్రీడాభివృద్ధి పనుల్లో వేగం పెంచాలని, అందుకు అవసరమైన చర్యలను తక్షణమే చేపట్టాలని మంత్రి తుమ్మల నాగేశ్వరావు సంబంధిత శాఖల ఉన్నతాధికారులను ఆదేశించారు. శనివారం జరిపిన సమీక్షా సమావేశంలో స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ తెలంగాణ ఎం.డి. సోనీబాల, పర్యాటకశాఖ ఎం.డి.గౌతమితో మాట్లాడారు. ప్రారంభించిన పనుల్లో ఎదురవుతున్న సమస్యలను వెంటనే పరిష్కరించేలా చర్యలు చేపట్టాలన్నారు. ఖమ్మం సర్దార్ పటేల్ స్టేడియంలోని సింథటిక్ ట్రాక్, మరో మల్టీ పర్పస్ స్టేడియం, కొత్తగూడెం యూనివర్సిటీలో స్టేడియం, ఖిల్లా రోప్ వే, హరిత భవన్ నిర్మాణ పనులు కొలిక్కి రావాలన్నారు. స్టేడియం ప్రాజెక్టుకు డీపీఆర్‌కు త్వరితగతిన మంజూరు ఇచ్చి తదుపరి చర్యలు చేపట్టాలని ఆదేశించారు.

18.5 అడుగులకు చేరిన వైరా నీటిమట్టం

వైరా జలాశయం నీటిమట్టం పూర్తి స్థాయి సామర్థ్యం దాటింది. సామర్థ్యం 18.3 అడుగులు కాగా, శనివారం నాటికి 18.5 అడుగులకు చేరింది. 19 అడుగులు దాటితే దీని పరిధిలోని ఐదు అలుగుల నుంచి నీరు వైరానదిలోకి చేరుతుంది. ఆయకట్టులో వేలాది ఎకరాల్లో వరిసాగు చేస్తున్న రైతులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. ప్రస్తుతం కుడి, ఎడమ కాల్వల నుంచి వరి పంటకు సాగునీరు అందిస్తున్న నేపథ్యంలో జలాశయం నిండటం ఊరట కలిగించే అంశం. రాజీవ్‌లింక్ కెనాల్ ద్వారా గోదావరి జలాలు అందుతున్న క్రమంలో వచ్చే ఇన్‌ఫ్లో, పంటలకు అందిస్తున్న నీటితో అవుట్‌ఫ్లో ఇంచుమించు సమానంగా ఉంది. మరి కొన్ని రోజులు గోదావరి జలాలు అందిస్తే సాగు, తాగు అవసరాలకు ఢోకా ఉండదు.

– న్యూస్‌టుడే, వైరా

WANTED
A well established Barcode Labels Manufacturing Company required young and dynamic
MARKETING EXECUTIVES
Age : Below 35 years
Salary: 20,000 to 25,000
Qual: Any Degree with Two Wheeler, No Sales Target
WEBPROS SOLUTIONS KHAMMAM
9063680605

ITI SPOT ADMISSIONS
ప్రభుత్వం నిర్ణయించిన ఫీజుల ప్రకారం సం॥రమునకు రూ. 16,500/- మాత్రమే. ఈ క్రింది కోర్సులలో ప్రవేశం గలదు. 1) ఫిట్టర్, 2) ఎలక్ట్రానిక్ మెకానిక్ 3) ఎలక్ట్రీషియన్ 4) ప్లంబర్ 5) డీజిల్ మెకానిక్, 6) డ్రాఫ్ట్‌మెన్ సివిల్.
నోట్: COPA (కంప్యూటర్) కోర్సు 1 సం॥కు రూ. 13,200/-లు మాత్రమే.
మిగతా వివరాలకు
మార్కోని ITI, నల్లగొండ
శ్రీ శారద ITI, మిర్యాలగూడ
Cell: 98482 45036, 94900 97071, 94404 05112

ఆ పాఠశాలల్లో.. అవసరానికి అవస్థలు

ఈనాడు పరిశీలన

ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు సరిపడా మరుగుదొడ్లు, మూత్రశాలలు లేకపోవడంతో వారి ఆరోగ్యం, పరిశుభ్రత, ఆత్మగౌరవంపై ప్రభావం చూపుతోంది. అవసరమైన సమయంలో మరుగుదొడ్లను వినియోగించుకునే అవకాశం లేక బాలికలు ఇబ్బందులు పడుతున్నారు. మూత్రాన్ని ఎక్కువసేపు ఆపుకోవడం, నీరు అందుబాటులో లేకపోవడం వంటి పరిస్థితులు ఆరోగ్య సమస్యలకు దారితీసే అవకాశం ఉంది. పలుచోట్ల బాలురు ఆరుబయటే తమ అవసరాలు తీర్చుకోవాల్సిన దుస్థితి నెలకొంది. 'న్యూస్‌టుడే' పరిశీలనల్లో పాఠశాలల్లో పరిస్థితులు ఇలా ఉన్నాయి.

న్యూస్‌టుడే పెనుబల్లి

లైనులో నిల్చోవలసిందే..

● పాఠశాల పేరు: జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాల, లంకపల్లి

● విద్యార్థుల సంఖ్య: 157 (బాలురు: 81, బాలికలు:76)

● మరుగుదొడ్లు : 3, మూత్రశాలలు: 3

● నిర్వహణ: ఈ పాఠశాలలో ప్రతి 25 మందికి ఒక మూత్రశాల ఉండటంతో పరిస్థితి ఇబ్బందికరంగా ఉంది. ఇక బాలురకు ఒక మూత్రశాలైనా లేక ఆరుబయటే అవస్థలు పడుతున్నారు.

శిథిలావస్థలో మూత్రశాల

● సాంఘిక సంక్షేమ బాలికల గురుకుల పాఠశాల, కల్లూరు ● 599 ● 60 (వసతిగృహంలో 40, పాఠశాల వద్ద శిథిలావస్థలో 20)

● పాఠశాలలో వద్ద ఉన్న 20 శిథిలావస్థలో ఉండటంతో విద్యార్థినులు వసతిగృహంలో ఉన్నవాటిని వినియోగిస్తున్నారు. పాఠశాల వద్ద ఉన్నవి వినియోగించలేని స్థితిలో ఉన్నాయి.

– న్యూస్‌టుడే, కల్లూరు

125 మందికి రెండే..

● ఉన్నత పాఠశాల, కొణిజర్ల

● 258 (బాలురు: 133, బాలికలు: 125)

● మరుగుదొడ్లు:2 మూత్రశాలలు: 2

125 మంది బాలికలకు కేవలం రెండు మూత్రశాలలే ఉండటంతో వారు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. బాలురకు ఆరు బయటకు వెళ్లాల్సిన పరిస్థితి. గ్రామంలో నీటి సరఫరా ఇబ్బంది ఏర్పడినప్పుడు పాఠశాలలోనూ ఇబ్బంది నెలకొంటోంది.

● అధ్వానంగా ఉంది.

– న్యూస్‌టుడే, కొణిజర్ల

ఆరుబయటకు వెళ్లాల్సిందే

● ఉన్నత పాఠశాల, తల్లాడ

● 169 (బాలురు 77, బాలికలు 92)

● మరుగుదొడ్లు: 5, మూత్రశాలలు 5

● ఈ పాఠశాలలో బాలికలకు కొంతమేర మెరుగైన వసతి ఉన్నా.. 77 మంది బాలురకు ఒక్కటీ లేకపోవడంతో తమ అవసరాలను ఆరుబయటే తీర్చుకోవాల్సిన దుస్థితి ఏర్పడింది.

– న్యూస్‌టుడే, తల్లాడ

మీ ఆత్మీయులకు శుభాకాంక్షలు తెలపడం మరవకండి

వివరాలకు
ప్రకటనలపై జి.ఎస్.టి. 5% అదనం
ఈనాడు కార్యాలయాలలోగాని, మీ దగ్గరలోని ఏజెంట్‌ను గాని సంప్రదించండి.
★ ఖమ్మం: 8008510764, 8008709925, 8008709924
★ కొత్తగూడెం, పాల్వంచ: 8008709920 ★ ఇల్లెందు, మధిర: 8008510764
★ మణుగూరు, భద్రాచలం: 8247668656 ★ పాలేరు: 8008709924
★ సత్తుపల్లి, అశ్వారావుపేట: 8008001776 ★ వైరా: 8008709925

(c) eenadu

ఈ శ్రావణ మాసంలో మీ ఈనాడు పెళ్లిపందిరితో.. సంతోషకరమైన పెళ్లిళ్లకు శ్రీకారం

నేడు, రేపు అన్ని కులాల ప్రభుత్వ ఉద్యోగ అవివాహితులకు సువర్ణావకాశం

తెలుగింటి వివాహ పరిచయాలకు ఆత్మీయ వేదిక అయిన 'ఈనాడు పెళ్లి పందిరి' అన్ని కులాల ప్రభుత్వ ఉద్యోగ అవివాహిత వధూవరులకు **ఉచిత ప్రొఫైల్ రిజిస్ట్రేషన్** కార్యక్రమం. వివాహం కోసం ఎదురు చూస్తున్నవారు, సంబంధిత కుటుంబీకులు నేడు, రేపు (ఆదివారం 30, సోమవారం 31, ఆగస్టు 2026) ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం 5.30 గంటల వరకు తమ ప్రొఫైల్‌ను ఉచితంగా రిజిస్టర్ చేసుకోవచ్చు.

రిజిస్ట్రేషన్ చేయదలచిన వధూవరుల బయోడేటా, ఫొటోలను క్రింద తెలిపిన ఫోన్ నంబర్లను సంప్రదించి వాట్సాప్ ద్వారా పంపవచ్చు.

95501 28306 & 83744 45190

వినియోగదారుల కోర్టు రికార్డుల తనిఖీ

రిజిస్ట్రార్ సత్యేంద్రతో ఖమ్మం కన్స్యూమర్ కోర్టు మెంబర్ వి.లలిత, సూపరింటెండెంట్ లలిత, ఇతర సిబ్బంది

ఖమ్మం న్యాయవిభాగం, న్యూస్‌టుడే: రాష్ట్ర వినియోగదారుల వివాదాల పరిష్కార కమిషన్ రిజిస్ట్రార్ వై. సత్యేంద్ర శనివారం ఖమ్మం జిల్లా కన్స్యూమర్ కోర్టును సందర్శించారు. రికార్డులు తనిఖీ చేసి అక్కడి సమస్యలను తెలుసుకున్నారు. సభ్యులు, సిబ్బందికి తగిన సూచనలు చేశారు. ఈ సందర్భంగా న్యాయవాదులు ఆయనను కలిసి కొన్ని రోజులుగా తాము ఎదుర్కొంటున్న సమస్యలను వివరించారు. ప్రెసిడెంట్ జాబెజ్ సామ్యూల్, మెంబర్ మాధవీలత సెలవులో ఉన్నారు. మరో సభ్యురాలు వడ్లమన్నాటి లలిత, సూపరింటెండెంట్ లలిత, సిబ్బంది భగవాన్, ఫ్రాన్సిస్ తదితరులు పాల్గొన్నారు.

31 నుంచి సామాజిక చైతన్య నాటకోత్సవాలు

ఖమ్మం సాంస్కృతికం, న్యూస్‌టుడే: ఖమ్మం భక్తరామదాసు కళాక్షేత్రంలో ఈనెల 31, సెప్టెంబరు 1, 2 తేదీల్లో సామాజిక చైతన్య నాటకోత్సవాలను నిర్వహించనున్నట్లు నిర్వాహకులు కె.దేవేంద్ర శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. అభ్యుదయ ఆర్ట్స్ అకాడమీ, హైదరాబాద్ ఆధ్వర్యంలో మూడు రోజుల పాటు సాయంత్రం 6 గంటలకు నాటక ప్రదర్శనలు జరుగుతాయని, అభ్యుదయ, సామాజిక, ప్రజాస్వామ్యవాదులు, కళాకారులు హాజరై జయప్రదం చేయాలని కోరారు.

జమలాపురంలో శ్రీవారికి సర్వాంగాభిషేకం

ఎర్రుపాలెం, న్యూస్‌టుడే: జమలాపురం శ్రీవేంకటేశ్వరస్వామి ఆలయాన్ని భక్తులు శనివారం అధిక సంఖ్యలో దర్శించుకున్నారు. తెల్లవారుజామునే శ్రీవారికి అర్చకులు పంచామృతాలతో సర్వాంగాభిషేకం నిర్వహించారు. శ్రీవారి ఆలయం, ఉప ఆలయాల్లో భక్తులు ప్రత్యేక పూజలు చేసి మొక్కులు చెల్లించుకున్నారు. ఉత్సవ మూర్తులను భక్తులు పల్లకీలో తోడ్కొనివచ్చి భక్త కల్యాణం నిర్వహించారు. కార్యక్రమాలను ఆలయ ఈఓ జగన్మోహన్‌రావు, ధర్మకర్త ఉప్పల విజయదేవశర్మ, ప్రధాన అర్చకులు ఉప్పల శ్రీనివాస్‌శర్మ పర్యవేక్షించారు. భక్తులకు అన్నపూర్ణ భవన్‌లో అన్నదానం సాగింది.

నయనశ్రీకి క్రీడల మంత్రి అభినందన

బోనకల్లు, న్యూస్‌టుడే: షార్ట్ ట్రాక్ స్పీడ్ ఐస్ స్కేటింగ్‌లో అంతర్జాతీయ పోటీలకు ఎంపికైన తాళ్లూరి నయనశ్రీని శనివారం రాష్ట్ర క్రీడల శాఖ మంత్రి వాకిటి శ్రీహరి అభినందించారు. మంత్రి ఛాంబరులో నయనశ్రీని శాలువాతో సత్కరించి బహుమతి అందజేశారు. షార్ట్ ట్రాక్ స్పీడ్ ఐస్ స్కేటింగ్‌లో అంతర్జాతీయ పోటీలకు అర్హత సాధించిన తొలి భారతీయ బాలికగా చరిత్రాత్మక మైలురాయిని సాధించిందని కొనియాడారు. మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షించారు. ఆమెను స్పోర్ట్స్ ఎండీ సోనిబాలా అభినందించి తమ వంతు ప్రోత్సాహం అందిస్తామని తెలిపారు.

చేరికలు అంతంతే..!

ముగిసిన ఎప్‌సెట్ 'ఇంజినీరింగ్' ప్రవేశాల ప్రక్రియ

ఖమ్మం విద్యావిభాగం, న్యూస్‌టుడే

జేఎన్‌టీయూహెచ్-పాలేరు కళాశాల

ఖమ్మం, భద్రాద్రికొత్తగూడెం జిల్లాల్లోని ప్రభుత్వ, ప్రైవేటు ఇంజినీరింగ్ కళాశాలల్లో ఈసారి ప్రవేశాలు అంతంత మాత్రంగానే ఉన్నాయి. కొన్ని మినహా మిగతా వాటిల్లో పరిస్థితి ఆశాజనకంగా లేదు. ఖమ్మం జిల్లాలోని పాలేరు జేఎన్‌టీయూ, భద్రాద్రికొత్తగూడెం జిల్లాలోని ఎర్త్‌సైన్స్ యూనివర్సిటీ ప్రభుత్వ కళాశాలలు కాగా, ఈ సంవత్సరం కొత్తగా మధిరకు జేఎన్‌టీయూహెచ్ ఇంజినీరింగ్ కళాశాల మంజూరైంది. మొత్తం 11 ప్రైవేటు ఇంజినీరింగ్ కాలేజీలున్నాయి.

2,262 సీట్ల భర్తీ: ఎప్‌సెట్ మొదటి, రెండో, మూడో విడత కౌన్సెలింగ్ పూర్తయ్యింది. అదే విధంగా స్పాట్, యాజమాన్య కోటా ప్రవేశాల భర్తీ ప్రక్రియ సైతం పూర్తిచేశారు. ఇక కళాశాలల్లో ప్రవేశాలు తీసుకునే అవకాశం లేదు. ఇప్పటివరకు చూస్తే ఉభయ జిల్లాల్లో మొత్తం 3,561 సీట్లకు కేవలం 2,262 సీట్లు మాత్రమే భర్తీ అయ్యాయి. సుమారు మూడు లేదా నాలుగు ప్రైవేటు కళాశాలల్లో మాత్రమే ప్రవేశాలు ఆశాజనకంగా ఉండగా మిగతా వాటిలో పెద్ద సంఖ్యలో ఖాళీలు మిగిలిపోయాయి.

ఈసారి సీఎస్ఎంకు డిమాండ్... గత ఏడాది సీఎస్‌సీఈ, సీఎస్ఎం బ్రాంచిలకు అధిక ప్రాధాన్యం ఉండగా ఈసారి సీఎస్ఎం బ్రాంచి సీఎస్‌ఈని వెనక్కు నెట్టింది. తర్వాత డేటా సైన్స్‌పై ఎక్కువ ఆసక్తి చూపారు. యాజమాన్య కోటాలో సీట్ల పరిస్థితి సైతం ఇదేవిధంగా ఉండటం విశేషం. కోర్ బ్రాంచిల్లో ఈసీఈ పరిస్థితి కొంత ఆశాజనకంగా ఉండగా, మిగతా వాటి పరిస్థితి అంతంతమాత్రంగానే మారింది.

పాలేరు పరిస్థితి దయనీయం... జేఎన్‌టీయూహెచ్-పాలేరు పరిస్థితి ఈసారి మరీ దయనీయంగా ఉంది. మొత్తం 300 సీట్లకు కేవలం 56 మంది మాత్రమే చేరటం గమనార్హం. వీటిలో సీఎస్‌డీ-15, సీఎస్ఈ-21, ఈసీఈ-15, ఈఈఈ-03, మెకానికల్-02 చొప్పున చేరారు. కళాశాల ప్రారంభమైన నాలుగేళ్ల తర్వాత ఇంత తక్కువగా సీట్లు భర్తీ కావటం ఇదే మొదటిసారి. కేటాయించిన 56 మందిలో 42 మంది మాత్రమే ఇప్పటివరకు హాజరయ్యారు. వసతులు సరిగా లేవనే కారణంగా ఇతర విద్యార్థులు ఇక్కడ చేరలేదని సమాచారం.

మధిరలో వచ్చే ఏడాది నుంచి... మధిరకు జేఎన్‌టీయూ ఇంజినీరింగ్ కళాశాల కౌన్సెలింగ్ ప్రక్రియ తుది దశలో మంజూరైంది. చాలామంది విద్యార్థులు ఇక్కడ కళాశాలను ఎంపిక చేసుకోలేదు. దీంతో జేఎన్‌టీయూ పాలకమండలి కూడా ప్రవేశాలను వచ్చే ఏడాదికి వాయిదా వేసింది.

ఇతర ప్రాంతాలపై ఆసక్తి.. ఉమ్మడి జిల్లాకు చెందిన అనేకమంది ఎప్‌సెట్ టాప్ ర్యాంకర్లలో కొంతమంది హైదరాబాద్‌లోని ప్రముఖ ఇంజినీరింగ్ కళాశాలల్లో చేరారు. జేఈఈ మెయిన్స్, అడ్వాన్స్‌డ్‌లో ర్యాంకులు సాధించిన విద్యార్థులు పొరుగు రాష్ట్రాల్లోని ప్రముఖ ఇంజినీరింగ్ కాలేజీల్లో చేరుతున్నారు. స్థానికంగా ఉన్న కళాశాలల్లో డిమాండ్ ఉన్న కోర్సుల్లో మాత్రమే ఎక్కువ మంది చేరుతున్నారు.

రోడ్డు ప్రమాదంలో వృద్ధుడి దుర్మరణం

తిరుమలాయపాలెం, న్యూస్‌టుడే: ఆగి ఉన్న లారీని, వెనుక నుంచి వచ్చిన మరో లారీ ఢీకొట్టిన ఘటనలో ఓ వృద్ధుడు మృతి చెందారు. ఈ ఘటనపై స్థానిక పోలీస్‌స్టేషన్‌లో శనివారం కేసు నమోదైంది. పోలీసులు తెలిపిన సమాచారం ప్రకారం.. ఆలుగడ్డ లోడుతో ఖమ్మం వైపునకు వస్తున్న ఓ లారీ దమ్మాయిగూడెం సమీపంలోని ప్రధాన రహదారి పక్కన శనివారం తెల్లవారుజామున నిలిపి ఉంచాడు. ఇదే సమయంలో వెనుక నుంచి ఖమ్మం వైపునకు ఓపెన్ క్యాబిన్‌తో వస్తున్న నూతన లారీ బలంగా ఢీకొట్టింది. ఈ ఘటనలో ఉత్తరప్రదేశ్ రాష్ట్రానికి చెందిన ఆరీఫ్(61) తీవ్ర గాయాలై మృతి చెందాడు. ఈ విషయం గమనించిన స్థానికులు పోలీసులకు సమాచారం అందించారు. సంఘటనా స్థలానికి చేరుకున్న పోలీసులు అక్కడి మృతదేహాన్ని శవ పంచనామా కోసం తరలించి, వివరాలు సేకరించి కేసు నమోదు చేసినట్లు వివరించారు.

రైలు నుంచి జారిపడి మహిళ..

ఎర్రుపాలెం, న్యూస్‌టుడే: రైలు నుంచి జారిపడి మహిళ మృతి చెందిన ఘటన శనివారం ఎర్రుపాలెం రైల్వే స్టేషన్ సమీపంలో చోటుచేసుకుంది. రైల్వే హెడ్ కానిస్టేబుల్ వేణుగోపాల్‌రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం. . విజయవాడ వెళ్లే గుర్తు తెలియని రైలు నుంచి ప్రమాదవశాత్తు జారిపడి సుమారు 35 ఏళ్ల వయసున్న మహిళ మృతి చెందిందని, ఆమె వివరాలు లభ్యం కాలేదని పేర్కొన్నారు. కాషాయం రంగు పంజాబీ, పచ్చ లెగ్గిన్ ధరించి ఉందని వివరించారు. రైల్వే ఎస్సై సీహెచ్.వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో కేసు నమోదుచేసి దర్యాప్తు చేస్తున్నారు. మృతదేహాన్ని అన్నం ఫౌండేషన్ బాధ్యుడు శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఖమ్మం ప్రభుత్వ ఆసుపత్రికి పోస్టుమార్టంకు తరలించారు. వివరాలు తెలిసిన వారు 87126 58589 సెల్‌ఫోన్ నంబరుకు తెలపాలని కోరారు.

ఆయుధ సామగ్రిని దాచేందుకొచ్చి.. పోలీసులకు చిక్కి

◆ డీపీకేఎంఎస్ సభ్యుడి అరెస్ట్

చర్ల, న్యూస్‌టుడే: ఛత్తీస్‌గఢ్‌లోని బీజాపూర్ జిల్లాలో నక్సల్స్ ఆయుధ సామగ్రిని దాచిపెట్టేందుకు వచ్చిన ఆ సంస్థ అనుబంధ డీపీకేఎంఎస్ సభ్యుడు శనివారం పట్టుబడ్డాడు. పోలీసుల కథనం ప్రకారం.. విశ్వసనీయ సమాచారంతో బాసగూడ పోలీసుస్టేషన్ నుంచి డీఆర్‌జీ (డిస్ట్రిక్ట్ రిజర్వ్‌డ్ గార్డ్) బలగాలు పెగడపల్లి అటవీ ప్రాంతంలో నక్సల్స్ వ్యతిరేక ఆపరేషన్ చేపట్టాయి. ఈక్రమంలో అటవీ ప్రాంతంలో అనుమానాస్పదంగా కనిపించిన వ్యక్తిని అదుపులోకి తీసుకున్నారు. అతడిని తర్రెం పోలీసు స్టేషన్ పరిధిలోని చిన్నగెల్లూరుకు చెందిన మావోయిస్టు డీపీకేఎంఎస్ సభ్యుడు బోగం లఖ్మగా గుర్తించారు. మావోయిస్టుల సామగ్రి, పేలుడు పదార్థాలను దాచిపెట్టేందుకు వచ్చినట్లు అంగీకరించాడు. అతడు చూపించిన ప్రదేశం నుంచి బీజీఎల్ లాంచర్, 18 బీజీఎల్స్ సెల్స్, 12 బాణం బాంబులు, హ్యాండ్ గ్రెనేడ్, రూ.50,050 నగదు ఇతర సామగ్రిని బలగాలు స్వాధీనం చేసుకున్నాయి. అడవుల్లో రహస్య స్థావరాల అన్వేషణ కోసం భద్రతా బలగాలు నిరంతర ఆపరేషన్లు కొనసాగిస్తున్నాయి.

భాజపాను గద్దె దించితేనే భవిష్యత్తు: బాగం

సమావేశంలో మాట్లాడుతున్న బాగం హేమంతరావు

ఖమ్మం మామిళ్లగూడెం, న్యూస్‌టుడే: కేంద్రంలోని భాజపా సర్కారును గద్దె దించితేనే ఈ దేశానికి భవిష్యత్తు ఉంటుందని సీపీఐ జాతీయ సమితి సభ్యుడు బాగం హేమంతరావు అన్నారు. ఖమ్మం గిరిప్రసాద్ భవన్‌లో శనివారం నిర్వహించిన సీపీఐ ప్రజా సంఘాల సంయుక్త సమావేశంలో ఆయన మాట్లాడారు. దేశంలో ప్రభుత్వ వ్యవస్థలను నిర్వీర్యం చేయడంతో పాటు ప్రజలను కులం, మతం పేరుతో విభజించి రాజకీయంగా లబ్ధి పొందాలని భాజపా చూస్తోందని ఆరోపించారు. దేశ సంపదను సంపన్నులకు ధారదత్తం చేస్తున్న నేపథ్యంలో సీపీఐ 'బద్లావ్ జరూరీ హై' పేరుతో దిల్లీలో సెప్టెంబరు 1న మహా ర్యాలీ చేపట్టనుందని తెలిపారు. ర్యాలీ తర్వాత రామ్‌లీలా మైదానంలో భారీ బహిరంగ సభ జరుగుతుందని, ఈ సభకు జిల్లాలోని సీపీఐ శ్రేణులు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల హామీల అమలులో విఫలమైందని, ప్రజాగ్రహంగా మారకముందే హామీలను నెరవేర్చేందుకు ప్రయత్నించాలని సూచించారు. ఈ సమావేశంలో జిల్లా కార్యదర్శి దండి సురేశ్, రాష్ట్ర సమితి సభ్యులు మహ్మద్ సలాం, యర్రా బాబు, ప్రజాసంఘాల నాయకులు పాల్గొన్నారు.

ర్యాక్ పాయింట్‌కు ఎరువుల రాక

చింతకాని, న్యూస్‌టుడే: ఖమ్మం జిల్లా చింతకాని మండలం పందిళ్లపల్లి రైల్వే ర్యాక్ పాయింట్‌కు 2327 మెట్రిక్ టన్నుల యూరియా, 319 మెట్రిక్ టన్నుల కాంప్లెక్స్ ఎరువులు శనివారం వచ్చాయని జిల్లా వ్యవసాయశాఖ అధికారి ధనసరి పుల్లయ్య తెలిపారు. యూరియాలో ఖమ్మం జిల్లాకు 1127 టన్నులు, భద్రాద్రి జిల్లాకు 600, మహబూబాబాద్ జిల్లాకు 500, ఖమ్మం సీఆర్పీకి 100 టన్నులు కేటాయించినట్లు ఆయన వివరించారు. దీంతోపాటు 319 టన్నుల 20.20.0.13 రకం కాంప్లెక్స్ ఎరువు వచ్చిందని పేర్కొన్నారు. యూరియా, కాంప్లెక్స్ ఎరువును లారీల ద్వారా ఆయా జిల్లాల్లోని సహకార సంఘాలకు, ఎరువుల దుకాణాలకు పంపిణీ చేశారు.

బిరబిరా తరలివస్తున్న కృష్ణమ్మ

★ పాలేరు రిజర్వాయర్‌కు సాగర్ నీరు

ఖమ్మం కలెక్టరేట్, న్యూస్‌టుడే: నాగార్జునసాగర్ జలాశయం నుంచి విడుదల చేసిన కృష్ణాజలాలు పాలేరు రిజర్వాయర్‌కు చేరుకుంటున్నాయి. దీని నుంచి ఖమ్మం, సూర్యాపేట, మహబూబాబాద్ జిల్లాల ప్రజలకు తాగునీటిని అందించనున్నారు. మూడు రోజుల క్రితం సాగర్ ఎడమ కాలువకు డ్యాం నుంచి నీటిని విడుదల చేశారు. పాలేరు రిజర్వాయర్‌కు శనివారం రాత్రికి సాగర్ నీరు చేరుకోనుంది. శనివారం సాయంత్రం వరకు నీటి మట్టం 15.90 అడుగులు ఉంది. ఇక్కడ 23 అడుగుల వరకు సాగర్ నీటితో నింపేందుకు నీటిపారుదల శాఖ అధికారులు పర్యవేక్షిస్తున్నారు. రోజుకు 3 వేల క్యూసెక్కుల చొప్పున నీటి ప్రవాహం వచ్చి చేరుతుందని, నాలుగు రోజుల్లో నిండుతుందని అంచనా వేస్తున్నారు.

తాగునీటికి ఢోకా లేదు.. పాలేరు జలాశయం ఒక్కసారి 23 అడుగుల వరకు నీటితో నింపితే మూడు జిల్లాలకు సుమారు 150 రోజుల వరకు తాగునీటిని అందించే అవకాశం ఉంటుంది. పాలేరు రిజర్వాయర్‌లో నీటి ఆధారంగా ఖమ్మం, మహబూబాబాద్, సూర్యాపేట జిల్లాల్లో కొన్ని ప్రాంతాలకు తాగునీటిని అందించేందుకు మిషన్ భగీరథ పథకాలు నిర్మించారు. వీటి ద్వారా పాలేరులో నీటిని బల్క్‌గా తీసుకుని డబ్ల్యూటీపీ (వాటర్ ట్రీట్‌మెంట్ ప్లాంట్)లో శుద్ధి చేసి పైపులైన్‌ల ద్వారా ఆయా ప్రాంతాల్లో ఓహెచ్ఎస్ఆర్‌లకు అందిస్తారు. అక్కడి నుంచి ఇంట్రా విలేజ్ పైపులైన్‌ల ద్వారా ఇంటింటికి తాగునీరు సరఫరా చేస్తారు. ఖమ్మం మున్సిపల్ కార్పొరేషన్ సహా పాలేరు నియోజకవర్గంలోని నాలుగు మండలాలు, ఏదులాపురం మున్సిపాలిటీ, మధిర నియోజకవర్గంలో చింతకాని, ముదిగొండ మండలాలకు పాలేరు నీటినే అందిస్తారు. పాలేరు జలాశయం పూర్తిగా నింపుతామని, కేవలం తాగునీటికి మాత్రమే వినియోగిస్తామని నీటిపారుదలశాఖ ఖమ్మం ఎస్ఈ మంగళపుడి వెంకటేశ్వర్లు 'న్యూస్‌టుడే'తో చెప్పారు. పాలేరు ఎగువన సాగర్ కాలువలో నీటిని ఎవరైనా దారి మళ్లించినా, మోటార్లతో తోడినా చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామన్నారు.

అనుమానాస్పద రీతిలో నర్సు..

శిరీష

పహాడీషరీఫ్, ములకలపల్లి, న్యూస్‌టుడే: అనుమానాస్పద స్థితిలో ఓ నర్సు మృతి చెందిన ఘటన పహాడీషరీఫ్ ఠాణా పరిధిలో చోటుచేసుకుంది. ఇన్‌స్పెక్టర్ లక్ష్మీనారాయణరెడ్డి తెలిపిన వివరాల ప్రకారం.. కొత్తగూడెం జిల్లా కేంద్రానికి చెందిన వూకి బ్రహ్మయ్య కుమార్తె శిరీష(21) ఏడు నెలల క్రితం మహేశ్వరంలో ఉంటున్న తన పిన్ని కీసర లవకుశ ఇంటికి వచ్చారు. తుక్కుగూడలోని ప్రైమ్‌కేర్ ఆసుపత్రిలో నర్సుగా పనిచేస్తున్న స్నేహితురాలు కాక సారిక.. శిరీషను అదే ఆసుపత్రిలో నర్సుగా చేర్చారు. ఆసుపత్రికి చెందిన ఓ గదిలో వీరిద్దరూ ఏడు నెలలుగా ఉంటున్నారు. శనివారం మధ్యాహ్నం ఒంటి గంటకు శిరీష తన గదికి వెళ్లి.. మళ్లీ ఆసుపత్రికి తిరిగిరాలేదు. 2 గంటలకే రావాల్సి ఉన్నా మూడు గంటలవుతున్నా గదిలో నుంచి బయటకు రాలేదు. వైద్యులు ఫోన్ చేసినా స్పందించలేదు. దీంతో ఆమె ఉంటున్న గదికి సిబ్బందిని పంపించారు. గది తలుపునకు లోపలి నుంచి గడియపెట్టి ఉండటంతో కిటికీ సందులోంచి చూడగా శిరీష నేలపై పడి ఉంది. ఆసుపత్రి సిబ్బంది తలుపు విరగ్గొట్టి లోనికి వెళ్లారు. అప్పటికే ఆమె మృతి చెంది ఉంది. సమాచారం అందుకున్న పహాడీషరీఫ్ పోలీసులు క్లూస్ టీంతో ఘటన స్థలానికి చేరుకుని పరిశీలించారు. శిరీష నుదుటిపై ఉన్న దెబ్బలపై ఆరా తీశారు. శిరీష ఒంటిపై గాయాలున్నాయని.. ఆమె మృతిపై అనుమానముందని పిన్ని కీసర లవకుశ పోలీసులకు ఫిర్యాదు చేశారు. అనుమానాస్పద స్థితిలో మృతి చెందినట్లు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఇన్‌స్పెక్టర్ తెలిపారు. ఆమెపై ఎవరైనా దాడికి పాల్పడ్డారా? అనే విషయంపై ఆసుపత్రితో పాటు బయట ఉన్న సీసీ కెమెరా దృశ్యాలను పరిశీలిస్తున్నట్లు పేర్కొన్నారు.

హత్యాయత్నం ఘటనలో చికిత్స పొందుతూ వ్యక్తి..

◆ నిందితుడి ఇంటికి నిప్పు

మౌలానా

బూర్గంపాడు, న్యూస్‌టుడే: మండలంలోని జింకలగూడెంలో శనివారం ఉద్రిక్తత నెలకొంది. వివాహేతర సంబంధం నేపథ్యంలో గ్రామానికి చెందిన ఇస్మాయిల్ అదే గ్రామానికి చెందిన మౌలానా(42)ను ఈ నెల 23న కారుతో ఢీకొట్టి చంపడానికి ప్రయత్నించాడు. ఈ ఘటనలో మౌలానా తీవ్రంగా గాయపడగా కుటుంబ సభ్యులు ఖమ్మం ఆసుపత్రికి తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ శనివారం తెల్లవారుజామున మృతి చెందాడు. మృతి సమాచారం తెలుసుకున్న మృతుడి బంధువులు, స్నేహితులు మౌలానా మృతదేహాన్ని నిందితుడి ఇంటికి తీసుకెళ్తుండగా పోలీసులు అడ్డుకోగా వాగ్వాదం చోటు చేసుకుంది. నిందితుడిని శిక్షించాలని మృతుడి కుటుంబీకులు మృతదేహంతో ఆందోళన చేపట్టారు. నిందితుడు ఇస్మాయిల్ ఇంటితోపాటు అతని సమీప బంధువు ఇంటిపై దాడి చేసి సామగ్రిని ధ్వంసం చేశారు. ఇస్మాయిల్ ఇంటికి నిప్పు పెట్టారు. పోలీసులు, స్థానికులు మంటలను ఆర్పివేశారు. పాల్వంచ డీఎస్పీ సతీష్‌కుమార్ ఆధ్వర్యంలో సీఐలు, ఎస్సైలు, సిబ్బంది గ్రామంలో మోహరించారు. నిందితుడు ఇస్మాయిల్‌పై పశువుల అక్రమ రవాణా అంశంలో జిల్లాలో పలు ఠాణాల్లో కేసులు ఉన్నట్లు ఎస్సై మేడ ప్రసాద్ తెలిపారు. అతనిపై రౌడీషీట్ ఉన్నట్లు తెలిసింది.

మనస్తాపంతో యువకుడి ఆత్మహత్య

శ్రీనివాసరావు

పెనుబల్లి, న్యూస్‌టుడే: పెనుబల్లి మండలం కొత్త లంకపల్లికి చెందిన దుగ్గిరాల శ్రీనివాసరావు(27) వివాహం కావడంలేదన్న మనస్తాపంతో ఇంట్లో ఎవ్వరూ లేని సమయంలో ఉరి వేసుకొని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. ఏఎస్సై పి.శ్రీనివాసరావు తెలిపిన వివరాలు ప్రకారం.. మృతుని తల్లిదండ్రులు ఈనెల 28న ఖమ్మంలో బంధువుల ఇంట్లో శుభకార్యానికి వెళ్లి రాత్రి ఇంటికి వచ్చి తలుపులు తెరిచేసరికి ఫ్యాన్‌కు చీరతో శ్రీనివాసరావు ఉరి వేసుకొని ఉన్నాడు. కిందకు దించిన తల్లిదండ్రులు, స్థానికులు పెనుబల్లి వైద్యశాలకు తరలించగా అప్పటికే మృతి చెందినట్లు వైద్యులు నిర్ధారించారు. ఈమేరకు మృతుని తండ్రి దుగ్గిరాల రామకృష్ణ ఇచ్చిన ఫిర్యాదు మేర కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఏఎస్సై తెలిపారు.

ఫీజు బకాయిల కోసం భాజపా నిరసన దీక్ష

నిరసన దీక్షలో పాల్గొన్న కోటేశ్వరరావు, ఉదయ్ ప్రతాప్ తదితరులు

ఖమ్మం కలెక్టరేట్, న్యూస్‌టుడే: రాష్ట్రవ్యాప్తంగా పెండింగ్‌లో ఉన్న రూ.15 వేల కోట్ల విద్యార్థుల ఫీజు బకాయిలు, ఉపకార వేతనాలు వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ ఖమ్మంలో ఆర్అండ్‌బీ అతిథి గృహం ఎదుట భాజపా, బీజేవైఎం ఆధ్వర్యంలో శనివారం నిరసన దీక్ష నిర్వహించారు. పార్టీ జిల్లా అధ్యక్షుడు నెల్లూరి కోటేశ్వరరావు, నల్గొండ ఇన్‌ఛార్జి ఉదయ్ ప్రతాప్ తదితరులు దీక్షలో పాల్గొన్నారు. 'ఫీజుల బకాయి- భాజపా లడాయి' నినాదంతో ప్లకార్డులు ప్రదర్శిస్తూ ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ఈ సందర్భంగా కోటేశ్వరరావు తదితరులు మాట్లాడుతూ.. కాంగ్రెస్, భారాస పాలనలో విద్యార్థులు తీవ్రంగా నష్టపోయారని అన్నారు. పేద విద్యార్థులకు ఉన్నత చదువులను దూరం చేశారని ఆరోపించారు. విద్యార్థులకు న్యాయం జరిగే వరకు తాము పోరాటం సాగిస్తామన్నారు. ఈ నిరసన దీక్షలో నున్నా రవికుమార్, సాయిరాం, గుత్తా వెంకటేశ్వర్లు, మంద సరస్వతి, రవి రాథోడ్, రామకృష్ణ, నరసింహారావు, మణి, నకిరికంటి వీరభద్రం తదితరులు పాల్గొన్నారు.

ప్రశాంతంగా కోర్టు పరీక్షలు

ఖమ్మం న్యాయవిభాగం, న్యూస్‌టుడే: ఖమ్మం జిల్లా కోర్టులో ఆఫీస్ సబార్డినేట్, ప్రాసెస్ సర్వర్ ఉద్యోగాలకు శనివారం నిర్వహించిన పరీక్షలు ప్రశాంతంగా ముగిశాయి. ఉదయం 10 నుంచి 11 గంటల వరకు ఆఫీస్ సబార్డినేట్, మధ్యాహ్నం 2 నుంచి 3 గంటల వరకు ప్రాసెస్ సర్వర్ పరీక్షలు నిర్వహించారు. అయితే.. పెళ్లైన కొందరు మహిళా అభ్యర్థులు హాల్ టికెట్‌పై తల్లిగారి ఇంటిపేరు, ఆధార్ కార్డుపై భర్త ఇంటిపేరు ఉండడంతో ఇబ్బందులు పడ్డారు. తీరా పరీక్ష కేంద్రానికి వెళ్లిన తర్వాత హాల్ టికెట్, ఆధార్ కార్డు జిరాక్స్ సెట్ సమర్పిస్తేనే పరీక్ష హాల్‌లోకి అనుమతిస్తుండటంతో అభ్యర్థులు జిరాక్స్ సెంటర్లకు పరుగులు పెట్టారు. సమయం మించి పోవడంతో కొందరు ఆందోళన చెందారు. ఈ విషయం ముందే ప్రకటించి ఉంటే ఒక జిరాక్స్ సెట్ వెంట తెచ్చుకునే వారమని ఆవేదన వ్యక్తం చేశారు.

బిహార్ వాసి హత్యకేసులో నిందితుల అరెస్టు

నిందితుల అరెస్టు చూపుతున్న వైరా ఏసీపీ, మధిర సీఐ, ఎస్సై

మధిర పట్టణం, న్యూస్‌టుడే: మధిరలో జరిగిన బిహార్ వాసి హత్య కేసును స్థానిక పోలీసులు ఛేదించారు. ఈనెల 11న మధిర-వైరా ప్రధాన రహదారి పక్కన పీవీఆర్ అండ్ ఎస్ ఫంక్షన్ హాలు సమీపంలోని బ్రిక్స్ కంపెనీ వద్ద బిహార్ రాష్ట్రం ముజఫర్‌పూర్ జిల్లా సదాత్‌పూర్ పైగంబర్‌పూర్ కొల్హువా ప్రాంతానికి చెందిన ఎండీ తాలీమ్ దారుణ హత్యకు గురైన సంగతి తెలిసిందే. ఈ కేసులో నిందితులైన బ్రిక్స్ కంపెనీలో పనిచేస్తున్న ఏపీలోని ఎన్టీఆర్ జిల్లా గంపలగూడెం మండలం కొమెర గ్రామానికి చెందిన గద్దల జమలయ్య, ఎర్రుపాలెం మండలం గుంటుపల్లి గోపారం గ్రామానికి చెందిన గంజి రాములమ్మ దంపతులను పోలీసులు శనివారం అరెస్టు చేశారు.

☆ వైరా ఏసీపీ సారంగపాణి తెలిపిన వివరాల ప్రకారం.. బిహార్‌కు చెందిన ఎండీ తాలీమ్ మద్యం మత్తులో మధిరలోని బ్రిక్స్ కంపెనీ వద్దకు వచ్చి రాములమ్మతో అసభ్యంగా ప్రవర్తించాడు. దీంతో ఆమె భర్త జమలయ్య కర్రతో కొట్టడంతో తలపై తీవ్ర గాయమై తాలీమ్ అక్కడికక్కడే మృతి చెందాడు. అనంతరం వారు తాము పనిచేస్తున్న బ్రిక్స్ కంపెనీ యజమాని కాసర్ల వెంకటేశ్వరరావుకు, అతని బంధువు పేరయ్యకు హత్య విషయం చెప్పారు. కొట్టి చంపిన కర్రను దాచి ఎట్లైనా పారిపొమ్మని వారు సలహా ఇచ్చారు. ఈ కేసును పోలీసులు పూర్తిస్థాయిలో దర్యాప్తు చేసి నిందితులను గుర్తించారు. వారిని విచారించడంతో అసలు విషయం వెలుగులోకి వచ్చింది. దంపతులపై హత్యా నేరం నమోదు చేయడంతోపాటు, సాక్ష్యాధారాలను తారుమారు చేయాలని సూచించినందుకు వెంకటేశ్వరరావు, పేరయ్యలనూ నిందితులుగా చేర్చారు. ప్రస్తుతం వారిద్దరూ పరారీలో ఉన్నారు. నిందితులు వినియోగించిన కర్రను, మృతుడి సెల్‌ఫోన్, దుస్తులను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. కేసును ఛేదించిన పట్టణ సీఐ రమేష్, ఎస్సై నవిత, సిబ్బందిని వైరా ఏసీపీ సారంగపాణి అభినందించారు.

EENADU Classifieds

BUSINESS SERVICES

BUSINESS OFFER

ఫ్రీ లాంచింగ్ ప్రొడక్ట్ బేసిడ్ ఇన్వెస్ట్‌మెంట్, బైనారి బిజినెస్ కాన్సెప్ట్ స్త్రీ/పు. నిరుద్యోగులు, MLM, మార్కెటింగ్ లీడర్స్ లక్షల్లో వీక్లీటీమ్ సంపాదన. ✆ 7013203996.

FINANCIAL SERVICES

లేక్‌ల్యాండ్ కంపెనీ - అన్నిలోన్లు ప్రాపర్టీ, LAP, బిజినెస్, వ్యవసాయ, టేకోవర్ పర్సనల్, గ్రూప్ లోన్లు @ 7% వడ్డీ. ఏజెంట్లు కావలెను. మంచి కమీషన్. 8961920779

PERSONAL CLASSIFIEDS

LOST

నా పేరు వేములపల్లి రంజిత్ కుమార్ S/o శ్రీనివాస్ (లేట్.) ఇంటి నెంబరు 5-3-416 ఖమ్మం నగరం ఖమ్మం జిల్లా. అనునాయొక్క ఒరిజినల్ గిఫ్ట్ డీడ్ డాక్యుమెంట్ 1300/2025. డేట్ 07/02/2025 . ఇంటి దగ్గర నుంచి రైల్వే స్టేషన్ దగ్గర జిరాక్స్ సెంటర్ కు వెళుతుండగా మార్గం మధ్యలో పోయినది. పై డాక్యుమెంట్ ఎవరికైనా లభించిన యెడల ఫోన్: 9985638888

REAL ESTATE

FLAT FOR SALE

ఖమ్మం, శ్రీనగర్ కాలనీ రోడ్ నెం.9లో పూర్తి ఇంటీరియర్‌తో 2,800 Sft లగ్జరీ ఫ్లాట్ అమ్మబడును. సెల్: 9177444973.

ఖమ్మం, మామిళ్లగూడెం, వెంకటేశ్వరస్వామి గుడి ఎదురుగా, తులసి ఆర్చిడ్‌లో 1350 SFT పై॥ గల 2 BHK ఫ్లాట్ నెం: 302 అమ్మబడును. 9052633690.

HOUSE FOR SALE

ఖమ్మం వరంగల్ క్రాస్ రోడ్ ఆదిత్యనగర్-1 ప్రక్కన ఉన్న 2 BHK ఈస్ట్ ఫేసింగ్ అమ్మబడును. 90% లోన్. Cell: 7993841894.

ఖమ్మం ఖిల్లా బాగ్‌రోడ్ నెం. 4లో సుమారు 175 గజాలలో నెలకు 7500/- అద్దె వచ్చు అన్ని వసతులు ఉన్న ఇల్లు అమ్మబడును. సంప్ర॥ 9959951469.

LAND FOR SALE

Tamilnadu Arunachala (Tiruvannamalai) 5.87 Acres Sale. Suitable for Ashrams, Institution, Farm Houses. ✆ 9840651404.

కల్లూరు మం॥, చెన్నూరు గ్రా॥, ఇంటిగ్రేటెడ్ స్కూల్‌కి దగ్గరలో బోరు, ఫెన్సింగ్‌తో 7 ఎకరాలు అమ్మకం. Cell: 9392122526, 9885603331.

MANGO FARM for sale 12.5 Acres, RTC Bus Route Road, Near SIDDIPET- MUSTABAD "T" JUNCTION, WITH 3 BORE WELLS. TOTAL FENCING PH:9391515600

PLOT FOR SALE

ఖమ్మం జిల్లా, సత్తుపల్లి(మం), కొత్తూరు రోడ్డులో గవర్నమెంట్ స్కూల్ దగ్గర, రోడ్డు సైడ్ 5 కుంటల స్థలం అమ్మకానికి కలదు. Ph: 9848482109, 7893333072.

DTCP & RERA Hyd కి సమీపంలో సదాశివపేట ఆరూరు నందు 300 ఎకరాల్లో మెగా వెంచర్‌లో గజం 8999/- మాత్రమే. 9959616622.

ఖమ్మం నగరం, ఖానాపురం హవేలి, కృష్ణుడి గుడి సమీపంలో మంచి నివాస ప్రాంతంలో LRS కలిగి ఉన్న ప్లాట్ అమ్మకానికి కలదు. ఫోన్: 9848572849.

LEASE

ఖమ్మం- కోదాడ హైవేకి నేలకొండపల్లికి ఆనుకొని 1.5 ఎకరాల ల్యాండ్ డెయిరీఫామ్స్, ఫాంహౌస్‌లకు, సామిల్స్‌కు, వ్యవసాయానికి అనువైన ల్యాండ్ ఫుల్ వాటర్ ఫెసిలిటీ, మంచి వాతావరణం గల ల్యాండ్ లీజుకు ఇవ్వబడును. డైరెక్ట్ ఓనర్, కావాల్సినవారు మాత్రమే వాట్సాప్ కాల్ చేయండి. సంప్ర॥ 9182463300.

JOBS

HR Executive, Floor Incharge/ Floor Supervisor - Female Candidates & Receptionist. ABC Hospital, Near S.P. Stadium, KMM. Cell: 9703362588, 9642646496.

శ్రీశ్రీశ్రీ హీరో షోరూమ్, బైపాస్‌రోడ్, ఖమ్మం నందు పనిచేయుటకు సేల్స్ మేనేజర్ కావలెను. అర్హత: ఏదైనా డిగ్రీ/ బి.టెక్, కంప్యూటర్ పరిజ్ఞానం తప్పనిసరి. ఆకర్షణీయమైన జీతం + ఇన్సెంటివ్స్ ఇవ్వబడును. ఇంటర్వ్యూ: ది. 31-08-2026 ఉ॥ 10:30 ని॥లకు. సంప్ర॥ 9949911636.

ఖమ్మం 3 టౌన్ ఏరియాలోని ప్రముఖ కంపెనీలో పనిచేయుటకు కంప్యూటర్ ఆపరేటర్ M/F, ఫీల్డ్ స్టాఫ్ కావలెను. సెల్: 9000708422, 9866434422.

ఖమ్మం అత్యంత ప్రతిష్ఠాత్మకమైన వ్యాపార దిగ్గజం G.V. మాల్‌లో పనిచేయుటకు డ్రైవర్స్ కావలెను. ఏజ్ 35-45, అర్హత: 10th పాస్, మంచి జీతం. అన్ని ఆటోమేటిక్ కార్లు డ్రైవ్ చేసే వారికి ప్రాధాన్యత. సెల్: 8639773677

హైదరాబాద్ సిటీలో బ్రాహ్మణ కుటుంబానికి వంట చేయడానికి బ్రాహ్మణ స్త్రీలు కావలెను. జీ॥25K-30K, భోజనము+వసతి కల్పించబడును. వెంటనే ✆ 9866252220

కొత్తగూడెం G.V. మాల్ నందు పనిచేయుటకు క్యాషియర్ వెంటనే కావలెను. సంప్రదించండి: 9281115830.

JOBS
ఖమ్మం సర్జికల్స్‌లో పని చేయుటకు MARKETING PERSONS కావలెను.
• Two Wheeler Must
Qul: 10th above
VISHAL SURGICALS
మామిళ్లగూడ, ఖమ్మం
Main Branch: నారాయణగూడ, హైదరాబాద్
9866155558

హైదరాబాద్ L.Bనగర్ ఓల్డేజ్ హోమ్ పనిచేయుటకు ANM GNM నర్సింగ్ స్టాఫ్ కావలెను. జీ: 20వేలు ఉచిత వసతి భోజనం. ✆ 9248580427, 9676335813

Hyd,ఆటోనగర్ మెడికల్ ఏజెన్సీలో చేయుటకు Expగల కంప్యూటర్ ఆపరేటర్లు 2&ప్యాకింగ్ హెల్పర్స్, 4వీలర్ డ్రైవర్లు, హౌస్‌కీపింగ్ వర్కర్లు కావలెను.9490044041

ఆర్వి డిజిటల్స్ - తిరుపతి నందు పనిచేయుటకు గ్రాఫిక్ డిజైనర్స్ (ఫోటోషాప్, కోరల్ డ్రా తెలిసినవారు), మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్స్ కావలెను. ✆ 86880 56789.

Exp. ఆయాలు / వార్డ్ బాయ్స్ నర్సులు కావలెను. జీతం: 21000/-నుండి 30,000/- వరకు ఇవ్వబడును. Hyd లో. Ph: 8096770770/ 9985601234.

WANTED
వందేభారత్ DEVELOPER'S 5-Crores Club లో జాయిన్ అవ్వడానికి హైదరాబాద్‌లో ఉన్న రియల్ ఎస్టేట్ సంస్థ మార్కెటింగ్ సిబ్బందిని ఆహ్వానిస్తుంది
Fortuner Car, Villa, 1 Kg Gold
2 year's Time
✆ 77991 60000

ప్రకటన చిన్నదైన స్పందన అతివేగం
ఈనాడు క్లాసిఫైడ్స్ B/W
రూ. 435/- మాత్రమే
(GST అదనం)

WANTED
హైదరాబాద్ లోని ఇబ్రహీంపట్నం దగ్గరలో ఉన్న మా ఫామ్ ల్యాండ్ లో రెండు కుటుంబాలు ఉన్నాయి. వారు వివిధ రకాల పనులు చేస్తుంటారు.
ఆ కుటుంబాలు చేసే పనులు సూపర్‌వైజ్ చేయుదానికి ఒక ఇంచార్జ్ కావాలి.
నెలకు జీతము 30,000.
వయస్సు 25 నుండి 40 సం॥ లు,
అర్హత - ఇంటర్మీడియట్,
ఏదైనా రంగంలో ఇంచార్జ్ కానీ సూపర్వైజర్ గా కానీ పనిచేసిన అనుభవం ఉండాలి.
ఇంటర్వ్యూ తేదీలు 31-08-26, 01-09-26 & 02-09-26, టైమింగ్స్ : ఉ. 10 నుండి 6 సా.
ఇంటర్వ్యూ కొరకు ఫోటోలు తీసుకొని రాగలరు.
సంప్రదించండి :
కామినేని హాస్పిటల్ దగ్గర, సూర్యోదయ కాలనీ, L.B.నగర్, హైదరాబాద్. Ph. 7842226933.
Mail : hradmin@sribalajiads.in

MARKETING/ SALES

సేల్స్ అసోసియేట్స్ కావలెను. AP/TGలో ప్రముఖ రియల్ ఎస్టేట్ కంపెనీ, Approved Lay-outs నందు మార్కెటింగ్ చేయుటకు స్త్రీపురుష అభ్యర్థులు కావలెను. కమీషన్, ఇన్సెంటివ్, శాలరీ కలదు. ✆ 91219 75888

SECURITY GUARDS

మరిపెడ బంగ్లా వద్ద పనిచేయుటకు సెక్యూరిటీ ఆఫీసర్, సూపర్‌వైజర్ &గార్డ్స్ కావలెను. ఫ్రీరూం, క్యాంటీన్, ESI,PF కలదు. ✆97044 14427, 9515919991

గమనిక: క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తాపత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనదారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్పు, ప్రకటనల ద్వారా ప్రజల నుండి ఎట్టి డబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలుచేసే ప్రకటనకర్తను బ్లాక్- లిస్టులో ఉంచే మరియు/ లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.

ఈనాడు
దినపత్రికలో అన్ని రకాల ప్రకటనల (అడ్వర్టైజ్‌మెంట్స్) కొరకు
Cell: 8008510764
ఈనాడు పత్రిక కోసం సంప్రదించండి
Cell: 9652211356

(c) eenadu

సత్తుపల్లి

•సత్తుపల్లి •మధిర • వైరా

ఎన్నికల హామీల అమల్లో ప్రభుత్వం విఫలం: కమల్‌రాజు

చింతకాని, ముదిగొండ, న్యూస్‌టుడే: ఎన్నికల హామీల అమల్లో రాష్ట్ర ప్రభుత్వం విఫలమైందని జడ్పీ మాజీ ఛైర్మన్ లింగాల కమల్‌రాజు విమర్శించారు. చింతకాని, ముదిగొండలో భారాస మండల కమిటీల సమావేశాల్లో ఆయన మాట్లాడారు. ఎన్నికల హామీలు అమలు చేయకుండా కాంగ్రెస్ ప్రభుత్వం కాలాయాపన చేస్తోందని విమర్శించారు. దీనిపై సెప్టెంబర్ 2 నుంచి 8 వరకూ ఆందోళనలు చేపడతామన్నారు. పార్టీ నాయకులు మంకెన రమేశ్, గడ్డం శ్రీను, పిన్నెల్లి శ్రీనివాస్, షేక్ మిరాసాహెబ్, సామినేని హరిప్రసాద్, పోట్ల వెంకటప్రసాదరావు, లక్ష్మారెడ్డి, వెంకట్‌గౌడ్, మల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

నోటీసులు అందుకున్నవారు వివరాలు తెలపాలి: కమిషనర్

కల్లూరు, న్యూస్‌టుడే: పురపాలక సంఘం పరిధి లోని పోలింగ్ బూత్‌ల వారీగా 'అనామలీస్'లకు (సర్ కార్యక్రమంలో పేర్లు సరిపోలని వారు) నోటీసులను ఇచ్చామని, వారికి కేటాయించిన తేదీల ప్రకారం వారంతా తమ ఆధారాలను అందజేసి ఓటును పునరుద్ధరించుకోవాలని పుర కమిషనర్ గుర్రం సాయికృష్ణారెడ్డి పేర్కొన్నారు. ఆయన శనివారం పట్టణం లోని పలు పోలింగ్ బూత్‌ల వద్ద నోటీసులు ఇచ్చిన వారితో మాట్లాడి వారు సమర్పించాల్సిన ఆధారాలను వివరించారు. పురపాలక సంఘం పరిధిలో అనామలీస్ ఓటర్లు 3,139, అన్‌మ్యాపింగ్ 107 మంది ఉన్నారని పేర్కొన్నారు.

సాయికృష్ణారెడ్డికి వినతిపత్రం ఇస్తున్న భారాస కౌన్సిలర్లు, నాయకులు

'మా వార్డుల్లోనూ వారి పెత్తనమేంటి..?'

కల్లూరు: పురపాలక సంఘం పరిధిలోని భారాస వార్డు కౌన్సిలర్లు గెలుపొందిన చోటా.. ఓడిపోయిన వారిని అడిగి అభివృద్ధి పనులు చేస్తున్నారని ఏడు వార్డుల కౌన్సిలర్లు శనివారం కమిషనర్ గుర్రం సాయికృష్ణారెడ్డికి వినతిపత్రాన్ని అందించారు. అభివృద్ధి పనులు నిర్వహించే సమయంలో పుర ఏఈ పర్యవేక్షణ ఎక్కడా కనిపించటంలేదని పేర్కొన్నారు. వార్డుల్లోని ప్రజలను సమావేశపరిచి అందరికి అవసరం ఉన్న చోట అభివృద్ధి పనులు చేయకుండా.. నాయకుల ఇష్టానుసారం చేయడం శోచనీయమని పేర్కొన్నారు. కౌన్సిలర్లు లక్కినేని రఘు, పెడకంటి కృష్ణయ్య, ఎండీ ఇస్మాయిల్, నాయకులు కనపర్తి రాజ్‌కుమార్, దార్ల నరసింహరావు, సయ్యద్ ఇంతియాజ్ తదితరులు పాల్గొన్నారు.

'వేతన బకాయిలు చెల్లించండి సారూ..!'

కల్లూరు పుర కార్మికులకు 9 నెలల వేతన బకాయిలు చెల్లించాలని లేకుంటే సెప్టెంబరు 16 నుంచి నిరవధిక సమ్మె తప్పదని ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి వేము రాంబాబు అన్నారు. శనివారం సాయంత్రం ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి ఆధ్వర్యంలో కమిషనర్ గుర్రం సాయికృష్ణారెడ్డికి సమ్మె నోటీసును అందించారు. పురపాలక సంఘం ఏర్పడి 15 నెలలు కాగా.. ఇప్పటికి కేవలం 6 నెలల వేతనాలే కార్మికులకు ఇచ్చారని పేర్కొన్నారు. వజీర్‌మీయా, మణిరాజు, అనిల్, శ్రీను, బాబుగౌడ్, ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

నూతన పింఛన్లకు దరఖాస్తుల ఆహ్వానం

సత్తుపల్లి, న్యూస్‌టుడే: సత్తుపల్లి మున్సిపాలిటీ పరిధిలో 'చేయూత' పింఛన్లకు ఇప్పటి వరకు దరఖాస్తు చేసుకోని అర్హులుంటే ఈనెల 30 లోపు పత్రాలు అందజేయాలని పురపాలక ఛైర్‌పర్సన్ ఎండీ రెహానాబేగం తెలిపారు. వితంతు, ఒంటరి మహిళ, దివ్యాంగులు, గీత, చేనేత కార్మికులు, ఫైలేరియా, డయాలసిస్ పింఛన్ల కోసం అర్హులు ఆయా ధ్రువీకరణ పత్రాలతో మున్సిపల్ కార్యాలయంలో దరఖాస్తు చేసుకోవాలని సూచించారు.

మేమున్నాం.. మీకు తోడుగా.. (10 AM TO 1 PM) సత్తుపల్లి : 79933 00536 మధిర : 98668 05652 వైరా : 76619 46938

వందేళ్ల మసీదుకు మౌలిక వసతులు కల్పించరూ..!

మధిర పట్టణం, న్యూస్‌టుడే: వందేళ్ల చరిత్ర ఉన్న మధిర జమియా మసీదు అభివృద్ధికి చర్యలు తీసుకోవాలని పురపాలక ఛైర్‌పర్సన్ సామినేని సుజాతకు ముస్లిం ఐక్య సంఘం ఆధ్వర్యంలో శనివారం వినతిపత్రం అందజేశారు. జమియా మసీదు (మర్కజ్) ఆవరణలో భక్తులకు అవసరమైన మౌలిక వసతులు కల్పించాలని కోరారు. నూతన షాదీఖానా నిర్మించాలని విజ్ఞప్తి చేశారు. మౌలానా షేక్ ముజాహిద్ ఇషాతి, సయ్యద్ రషీద్, ఎస్‌కే బాజీ, గౌసుద్దీన్, మస్తాన్ పాల్గొన్నారు.

వానొస్తే.. వరద.. బురదే..!

సత్తుపల్లి, న్యూస్‌టుడే

సత్తుపల్లి పురపాలక సంఘం 5వ వార్డులో సమస్యలు వీడటంలేదు. ప్రధానంగా శివసాయినగర్ ప్రాంతంలో డ్రైనేజీ వ్యవస్థ అస్తవ్యస్తంగా మారింది. దీంతో ఏటా వర్షాకాలం అంటే అక్కడి ప్రజలు ఆందోళన చెందాల్సిన పరిస్థితి నెలకొంటోంది. కాలనీ 2006లో ఏర్పడగా.. నాటి నుంచి నేటికీ ఆ ప్రాంతంలో మౌలిక సదుపాయాల కల్పనకు దూరంగానే ఉంది. ఇటీవల స్థానికులు వార్డు సమస్యలను పరిష్కరించుకునేందుకు కమిటీని ఏర్పాటు చేసుకున్నారు. ప్రధానంగా డ్రైనేజీలే అక్కడి ప్రజలకు జఠిల సమస్యగా మారాయి.

ఏటా సీజనల్ వ్యాధులు..

పలు చోట్ల డ్రైనేజీలు ధ్వంసమై మురుగు నీరు రోడ్లపైకి ప్రవహిస్తోంది. వర్షం పడిన సందర్భంలో కొందరి ఇళ్ల ముందు వాకిట్లోకి వరద నీరు చేరి ఆ ప్రాంతమంతా అపరిశుభ్రంగా మారుతోంది. కాలనీ ప్రధాన రహదారికి ఇరువైపులా డ్రైనేజీలు నిర్మించాల్సి ఉండగా కేవలం కచ్చా కాలువ తీసి వదిలేశారు. కొన్ని వీధుల్లో కాలువల్లో పిచ్చి మొక్కలు చెత్తాచెదారం పేరుకుపోయింది. డ్రైనేజీల్లోనూ పూడికలు తీయకపోవడంతో మురుగు నీరు నిల్వ చేరుతోంది. దోమలు, ఈగల బెడదతోపాటు దుర్వాసన తీవ్రంగా వ్యాపిస్తోంది. ఖాళీ స్థలాల్లోనూ వర్షపునీరు నీలువ చేరుతూ సీజన్ వ్యాధులు వ్యాపిస్తున్న పరిస్థితి నెలకొంటోంది.

శివసాయినగర్‌లో రోడ్డుపై నిలిచిన వరద నీరు

● ఇక్కడి జనాభాలో 30 శాతం మంది పేదలు. దాదాపు 15 ఏళ్లుగా అద్దెలకే ఉంటున్నారు. ఇళ్ల స్థలాలు, ఇళ్లు ఇవ్వాలని పలువురు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నారు. మిషన్ భగీరథ పైపులు వేశారే గానీ తాగు నీరు సరఫరా చేయడం లేదు. అక్కడ భవనాలకు సొంతంగా బోర్లు ఉండటంతో వాటిని వినియోగించుకుంటూ తాగునీటిని బయట కొనుగోలు చేసుకుంటున్నారు. కుక్కలు, పందుల బెడత ఉంది. మున్సిపల్ సిబ్బంది సకాలంలో చెత్తను సేకరించడంలేదన్న విమర్శలూ ఉన్నాయి. దోమల నివారణకు ఫాగింగ్ చేయడం, బ్లీచింగ్ చల్లించడం లేదని పలువురు పేర్కొంటున్నారు.

అన్ని సమస్యలు పరిష్కరిస్తాం: కొండ్ర నర్సింహ, పుర కమిషనర్, సత్తుపల్లి

ప్రస్తుతం అన్ని వార్డుల్లో సమస్యలను గుర్తించి పరిష్కరిస్తున్నాం. ఆ వార్డులోనూ అన్ని సమస్యలను పరిష్కరిస్తాం. వర్షాకాలం నేపథ్యంలో వార్డుల్లో దోమల నివారణకు ఫాగింగ్ చేయిస్తున్నాం. ఆ ప్రాంతంలోనూ తగు చర్యలు చేపడతాం. సమస్యలను మా దృష్టికి తీసుకొస్తే పరిష్కారానికి కృషి చేస్తాం.

'వీబీ జీ రామ్‌జీ'పై అవగాహన

మల్లవరంలో మాట్లాడుతున్న తహసీల్దార్ కరుణాకర్‌రెడ్డి

తల్లాడ, న్యూస్‌టుడే: మండలంలోని గ్రామ పంచాయతీల్లో వీబీ జీరామ్‌జీ పథకంపై మొదటి గ్రామసభ, అవగాహన కార్యక్రమాలను శనివారం సర్పంచుల అధ్యక్షతన నిర్వహించారు. మల్లవరంలో నిర్వహించిన గ్రామ సభలో తహసీల్దార్ టి.కరుణాకర్‌రెడ్డి, ఎంపీడీవో ఎ.శ్రీధర్‌రాజు ప్రజలకు అవగాహన కల్పించారు. సర్పంచి కిరణ్‌కుమార్, ఉపసర్పంచి యశోద, సిబ్బంది పాల్గొన్నారు.

అతిథి అధ్యాపక పోస్టులకు దరఖాస్తుల ఆహ్వానం

సత్తుపల్లి, న్యూస్‌టుడే: సత్తుపల్లి జేవీఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఖాళీగా ఉన్న అధ్యాపకుల పోస్టులకు తాత్కాలిక ప్రాతిపదికన నియామకాలు చేపట్టేందుకు అతిథి అధ్యాపకుల నుంచి దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ ఎన్.గోపి శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. 2026-27 విద్యా సంవత్సరానికి కంప్యూటర్ సైన్స్- 1, కామర్స్- 1 పోస్టుకు దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. సెప్టెంబర్ 1 సాయంత్రం 4 గంటలలోపు అభ్యర్థులు పూర్తి బయోడేటా, ధ్రువపత్రాల జిరాక్సులను సమర్పించాలని పేర్కొన్నారు.

ఉపకరణాల వితరణ

కల్లూరు, న్యూస్‌టుడే: సన్‌రైజ్ సంస్థ ద్వారా మండలంలోని చిన్నకోరుకొండి గ్రామంలోని రెండు అంగన్‌వాడీ కేంద్రాలకు శనివారం సుమారు రూ. 10 వేల విలువైన కుర్చీలు, ఫ్యాన్లను రామకృష్ణ కుమార్తె పుట్టినరోజు సందర్భంగా వితరణగా అందించారు. ● చంద్రుపట్ల జడ్పీహెచ్ఎస్ పాఠశాల విద్యార్థులకు గ్రామస్థురాలు అనిపెద్ది కుసుమకుమారి తన కుమార్తె మెహినీకుమారి జ్ఞాపకార్థం రూ. 10 వేల విలువైన వాటర్ బాటిళ్లు, పెన్నులు శనివారం అందించారు.

డీసీసీ కార్యదర్శిగా సతీష్

వైరా, సత్తుపల్లి, న్యూస్‌టుడే: డీసీసీ కార్యదర్శిగా గొల్లపూడి గ్రామానికి చెందిన మిట్టపల్లి సతీష్‌ను నియమిస్తూ జిల్లా అధ్యక్షుడు నూతి సత్యనారాయణ ప్రకటించారు. ఆయన నియామకం పట్ల పలువురు హర్షం వ్యక్తం చేశారు. ● డీసీసీ జిల్లా సెక్రటరీగా సత్తుపల్లికి చెందిన సీనియర్ కాంగ్రెస్ నాయకుడు దామెర రమేష్‌ను నియమిస్తూ నూతి సత్యనారాయణగౌడ్ ఉత్తర్వులు అందజేశారు.

'క్రైస్తవులపై దాడులు ఆపకుంటే ఉద్యమిస్తాం'

సత్తుపల్లి, న్యూస్‌టుడే: దేశంలో క్రైస్తవులపై జరుగుతున్న దాడులను నివారించకుంటే జాతీయ స్థాయిలో ఉద్యమాలు చేపడతామని నేషనల్ క్రిస్టియన్ కౌన్సిల్ పొలిటికల్ వింగ్ అధ్యక్షుడు అలవాల కరుణాకర్ హెచ్చరించారు. సత్తుపల్లిలోని అంబేడ్కర్ విగ్రహం వద్ద పాస్టర్లు నల్ల బ్యాడ్జిలు ధరించి నిరసన వ్యక్తం చేశారు. అనంతరం ర్యాలీ నిర్వహించారు. క్రిస్టియన్ సంస్థలపై కేంద్ర ప్రభుత్వం ఆంక్షలను ఎత్తివేయాలన్నారు. కాశీ సతీష్‌కుమార్, ఎం.బాలస్వామి, శ్రీనివాస్, దేవసహాయం, వరప్రసాద్, సామేలు తదితరులు పాల్గొన్నారు.

రోడ్డు ఇలా.. ప్రయాణం ఎలా..?

కల్లూరు మండలంలోని రఘునాథగూడెం గ్రామానికి ర.భ.శాఖ ఆధ్వర్యంలో నిర్మించిన బీటీ రహదారి నిర్వహణకు నోచుకోక ఇదిగో ఇలా తీవ్రంగా దెబ్బతిని మట్టిరోడ్డులా మారింది. గోతుల మయంగా ఉన్న ఈ రోడ్డులో ప్రయాణం అంటే వాహనదారులకు పరీక్షే అవుతోంది. తరచూ ప్రమాదాలూ చోటుచేసుకుంటున్నాయి. ఇప్పటికైనా ఈ రోడ్డును పునరుద్ధరించాలని అధికారులను స్థానికులు కోరుతున్నారు. ఈ సమస్యపై ర.భ.శాఖ ఏఈ రవిచంద్రను 'న్యూస్‌టుడే' వివరణ ఇస్తూ ఉన్నతాధికారులకు నివేదిక పంపామని, నిధులు మంజూరైతే పనులు ప్రారంభిస్తామని వివరించారు. – కల్లూరు, న్యూస్‌టుడే

మల్చింగ్ విధానంలో.. మిరప సాగు..!

తల్లాడ మండలం బాలపేట గ్రామానికి చెందిన రైతు గుడిపల్లి గోపయ్య మల్చింగ్ విధానంలో మిరప పంటను సాగు చేస్తున్నారు. ముందుగా పొలాన్ని సిద్ధంచేసి బోదెలను తోలి వాటిలో డ్రిప్ పైపులను ఏర్పాటు చేశారు. బోదెలపై మల్చింగ్ పేపరు ఏర్పాటు చేసి దానికి రంధ్రాలు వేసి వాటిలో మిర్చి మొక్కలను నాటించారు. ఈ విధానంలో మిరప సాగు చేస్తే కలుపు సమస్య తగ్గుతుందని, సాగునీరు తక్కువగా పడుతుందని, తక్కువ పెట్టుబడితో పంటను పండించవచ్చని రైతు వివరించారు. – తల్లాడ, న్యూస్‌టుడే

ఎవరో వస్తారని.. ఎదురుచూడకుండా..!

రోడ్డుపై నడిచేందుకు వీలులేని గోతులు.. నిత్యం అవస్థలతో రాకపోకలు.. పలుమార్లు అధికారులు ప్రజాప్రతినిధులకు విన్నవించుకున్నా పట్టించుకోకపోవడంతో విసుగుచెందిన స్థానికులు తామే స్వచ్ఛందంగా ముందుకు వచ్చి సమష్టిగా గోతులను పూడ్చుకున్నారు. ఎవరో వస్తారని ఏదో చేస్తారని ఎదురుచూడకుండా మధిర పురపాలకం ఇల్లందులపాడులోని కాలనీవాసులు శనివారం స్వచ్ఛందంగా గుంతలను పూడ్చుకుని తమ సమస్యను తామే పరిష్కరించుకున్నారు. – మధిర పట్టణం, న్యూస్‌టుడే

చెట్ల నరికివేతపై విచారణ

కారేపల్లి, న్యూస్‌టుడే: కారేపల్లికి చెందిన ఓ ప్రైవేటు స్థలంలో ఉన్న టేకుచెట్లను అనుమతులు లేకుండా నరికివేశారని అటవీశాఖ జిల్లా అధికారులకు స్థానికులు ఫిర్యాదు చేశారు. ఫారెస్టు టాస్క్‌ఫోర్స్ డీఆర్‌ఓ ఏ.నాగమణితో పాటు సెక్షన్, బీట్ ఆఫీసర్లు ప్రదేశంలో శనివారం విచారణ చేపట్టారు. సంబంధించిన రిపోర్టు అధికారులకు అందిస్తామన్నారు.

విద్యార్థులకు వితరణ

వైరా: స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులకు దాతలు చేయూత అందించారు. ఉచిత అల్పాహారం అందిస్తున్న నేపథ్యంలో ఎస్సై పుష్పాల రామారావు సూచనలతో స్థానిక స్టీల్ దుకాణదారులు శ్రీమన్నారాయణ, సాయికృష్ణ, మోహన్‌కృష్ణ విద్యార్థులకు అవసరమైన స్టీల్‌ప్లేట్లు, గ్లాసులను శనివారం అందించారు. ఇన్‌ఛార్జి ప్రిన్సిపల్ వీరాస్వామి పాల్గొన్నారు.

శ్రమదానంతో గుంతలు పూడ్చిన తెదేపా నాయకులు

కొణిజర్ల, న్యూస్‌టుడే: ఖమ్మం-అశ్వారావుపేట ప్రధానరహదారిలో ప్రమాదకరంగా ఉన్న గుంతలను అధికారులు పట్టించుకోకపోవడాన్ని నిరసిస్తూ వైరా నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ నాయకులు శనివారం శ్రమదానం చేపట్టారు. వైరా మున్సిపాలిటీ పరిధిలోని పల్లిపాడు వద్ద రహదారిలో ఉన్న పెద్దగుంతలను నాయకులు పూడ్చివేశారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి శాశ్వత మరమ్మతులు చేయాలని డిమాండ్ చేశారు. చెరుకూరు చలపతి, బొల్లేపల్లి శ్రీనివాసరావు, కిలారు సురేంద్ర, మోత్కూరు వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

రహదారిలోని గుంతలలో మట్టిని పోసి పూడుస్తున్న తెదేపా నాయకులు

దేవేంద్రనాథ్‌కు తుమ్మల నివాళి

ముదిగొండ, న్యూస్‌టుడే: మండలంలోని ఖానాపురానికి చెందిన కాంగ్రెస్ సీనియర్ నాయకుడు పొదిల రవికుమార్ తండ్రి పొదిల దేవేంద్రనాథ్(88) అనారోగ్యంతో హైదరాబాద్‌లోని ఓ ప్రైవేటు ఆసుపత్రిలో శనివారం మృతిచెందారు. దేవేంద్రనాథ్ చిత్రపటానికి వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, మాజీ ఎమ్మెల్సీ బాలసాని లక్ష్మీనారాయణ, సుడా ఛైర్మన్ పువ్వాళ్ల దుర్గాప్రసాద్‌లు పూలమాలలు వేసి నివాళులర్పించారు. పార్టీ నాయకులు హనుమంతరావు, ఖాదర్‌బాబా, యలగొండస్వామి, సాదు రమేశ్‌రెడ్డి, కమర్తపు మురళి, దేవేంద్రం తదితరులు పాల్గొన్నారు.

దేవేంద్రనాథ్ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న తుమ్మల నాగేశ్వరరావు

'జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు కేటాయించాలి'

మధిర, న్యూస్‌టుడే: జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు కేటాయించాలని డిమాండ్ చేస్తూ తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్(టీడబ్ల్యూజేఎఫ్) ఆధ్వర్యంలో చేపట్టిన పాదయాత్ర శనివారం మధిర మండలంలో కొనసాగింది. స్థానిక తహసీల్దార్ రాంబాబుకు సంఘ నాయకులు పాల్గొన్నారు.

ఎర్రుపాలెం: జర్నలిస్టులందరికీ ఇళ్లస్థలాలు ఇవ్వాలని టీయూడబ్ల్యూజేఎఫ్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు సయ్యద్ ఖదీర్, కొత్తపల్లి శ్రీనివాసరెడ్డి ఆధ్వర్యంలో జర్నలిస్టులు శనివారం ఎర్రుపాలెంలోని అంబేడ్కర్ కూడలి నుంచి రెవెన్యూ కార్యాలయం వరకు పాదయాత్ర నిర్వహించారు. తహసీల్దార్ సునీత ఎలిజిబెత్‌కు వినతిపత్రం అందించారు. బండారు నరసింహారావు, సర్పంచి ఎన్. అశ్విని, ఎస్.కవిత, పలు పార్టీల నాయకులు పాల్గొన్నారు.

ఎర్రుపాలెంలో తహసీల్దార్‌కు వినతిపత్రం అందిస్తున్న జర్నలిస్టులు, వివిధ పార్టీల నాయకులు

తెలుగు భాష పరిరక్షణలో విద్యార్థులు ముందుండాలి

మధిర పట్టణం, న్యూస్‌టుడే: తెలుగు భాష పరిరక్షణలో విద్యార్థులు ముందుండాలని ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రధానాచార్యుడు డా. ఎం.రవీంద్రారెడ్డి సూచించారు. తెలుగు భాషా దినోత్సవాన్ని శనివారం ఘనంగా నిర్వహించారు. తెలుగు గొప్పతనం, సాహిత్యం ప్రాధాన్యత, పరిరక్షణకు తీసుకోవాల్సిన చర్యలను వివరించారు. వైస్ ప్రిన్సిపల్ జి.అరుణ, ఎస్.ఇందిర, పి.సుజాత, పి.లక్ష్మీనారాయణ పాల్గొన్నారు. ప్రభుత్వ జూనియర్ కళాశాలలో తెలుగు భాషా దినోత్సవంతో పాటు జాతీయ క్రీడా దినోత్సవాన్ని ప్రిన్సిపల్ జి.శంకర్ అధ్యక్షతన నిర్వహించారు.

ఎర్రుపాలెం: స్థానిక కేజీబీవీ పాఠశాలలో శనివారం తెలుగు భాషా దినోత్సవాన్ని నిర్వహించారు. గిడుగు వెంకట రామమూర్తి చిత్రపటానికి నివాళులర్పించారు. తెలుగు భాషకు ఆయన అందించిన సేవలను కొనియాడారు. విద్యార్థినులు తెలుగుతల్లి వేషధారణలతో అలరించారు.

కారేపల్లి: కస్తూర్బా విద్యాలయం, స్థానిక ప్రభుత్వ ఇంటర్ కళాశాలతో పాటు పలు పాఠశాలల్లో తెలుగు భాష దినోత్సవాన్ని శనివారం నిర్వహించారు. భాష ప్రాముఖ్యతపై ఎస్ఓ ఝాన్సీసౌజన్య, ప్రధానాచార్యురాలు విజయకుమారి వివరించారు. ఉపాధ్యాయులు, అధ్యాపకులను సన్మానించారు. విద్యార్థినులకు ఉపన్యాసం, పాటలు, నృత్య పోటీలు ఏర్పాటు చేశారు.

తల్లాడ: స్థానిక బాలభారతి విద్యాలయంలో తెలుగు భాషా దినోత్సవాన్ని నిర్వహించారు. గిడుగు రామమూర్తి చిత్రపటానికి పూలమాలవేసి నివాళి అర్పించారు.

మధిర పట్టణం: తెలుగుతల్లి వేషధారణలో విద్యార్థినులు

ప్రయాణంలో మారిన బ్యాగులు

ల్యాప్‌టాప్ ట్రాకింగ్‌తో గుర్తింపు

ముదినేపల్లి, న్యూస్‌టుడే: ఖమ్మం జిల్లా కల్లూరుకు చెందిన ముఖేశ్ గుప్తా భీమవరం నుంచి విజయవాడకు బస్సులో శనివారం ప్రయాణిస్తున్నారు. అదే సమయంలో కలవపూడి సత్రానికి చెందిన శివప్రసాద్ అదే బస్సులో ప్రయాణిస్తూ ముదినేపల్లిలో నిద్రమత్తులో పొరపాటున గుప్తా బ్యాగ్ తీసుకుని దిగిపోయాడు. గుప్తా విజయవాడలో దిగగా బ్యాగ్ కనిపించకపోవడంతో అందులోని ల్యాప్‌టాప్‌లోని జీపీఎస్ ట్రాకింగ్ చేశారు. అది కలవపూడి సత్రంలోని సాయిలక్ష్మీ రెస్టారెంట్ వద్ద ఉన్నట్లు గుర్తించి ఆన్‌లైన్‌లో ఫోన్ నంబరుతో ఆ రెస్టారెంట్ యజమానిని సంప్రదించారు. దీంతో శివప్రసాద్ బ్యాగ్ చూసుకుని మారిపోయినట్లు గుర్తించి ముదినేపల్లి పోలీసు స్టేషన్‌కు అప్పగించారు. ఎస్సై వీరభద్రరావు, సిబ్బంది సమక్షంలో బ్యాగ్‌ను ముఖేష్ గుప్తాకు అప్పగించారు. బ్యాగులో ల్యాప్‌టాప్, బంగారు గొలుసు, రెండు బ్రాస్‌లెట్లు ఉన్నాయి. నిజాయితీగా బ్యాగ్‌ను అప్పగించిన శివ ప్రసాద్‌ను ఎస్సై అభినందించారు.

ఘనంగా జాతీయ క్రీడా దినోత్సవం

కుప్పెనకుంట్లలోని బీసీ బాలుర గురుకులంలో ధ్యాన్‌చంద్ చిత్రపటం వద్ద నివాళులు

పెనుబల్లి, న్యూస్‌టుడే: మండలంలోని కుప్పెనకుంట్లలోని బీసీ బాలురు గురుకుల పాఠశాల కుంచపర్తిలో శనివారం స్పోర్ట్స్ డే సందర్భంగా హాకీ మాంత్రికుడు మేజర్ ధ్యాన్‌చంద్ జన్మదిన వేడుకలను నిర్వహించారు. ఆయన చిత్రపటం వద్ద నివాళులర్పించారు. విద్యార్థులకు క్రీడాపోటీలు, వ్యాసరచన, క్విజ్, వక్తృత్వ పోటీలు సాగాయి. విజేతలకు బహుమతులు అందించారు. ప్రిన్సిపల్ జ్యోతి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

బోనకల్లు: జాతీయ క్రీడా దినోత్సవాన్ని బోనకల్లు ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఘనంగా నిర్వహించారు. ధ్యాన్‌చంద్ చిత్రపటానికి ప్రిన్సిపల్ నళిని, సిబ్బంది నివాళులర్పించారు.

మధిర గ్రామీణం: ఆత్కూరులోని శ్రీనిధి పాఠశాలలో మేజర్ ధ్యాన్‌చంద్ చిత్రపటానికి కరస్పాండెంట్ బి.అంజన్ బాబు, విద్యార్థులు, నివాళులర్పించారు.

ముదిగొండ: బాణాపురం జడ్పీహెచ్ఎస్‌లో జాతీయ క్రీడా దినోత్సవం సందర్భంగా ధ్యాన్‌చంద్ చిత్రపటానికి ఉపాధ్యాయులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. జాతీయస్థాయి క్రికెట్ పోటీల్లో పాల్గొన్న పాఠశాల పూర్వ విద్యార్థినులు ఎర్ర రచిత, మరికంటి భవ్యశ్రీలను సన్మానించారు.

గ్రామాల అభివృద్ధికి ప్రాధాన్యం

వైరా, న్యూస్‌టుడే: గ్రామ పంచాయతీల అభివృద్ధికి ప్రాధాన్యత ఇస్తున్నామని ఎమ్మెల్యే రాందాస్‌నాయక్ పేర్కొన్నారు. సర్పంచుల సంఘం జిల్లా అధ్యక్షుడిగా ఎన్నికైన గోపవరం సర్పంచి అబ్బూరి నరహరిని శనివారం వైరా క్యాంపు కార్యాలయంలో సన్మానించారు. సర్పంచుల సమస్యలతో పాటు పంచాయతీల్లో అభివృద్ధి చేసేందుకు చొరవతో పని చేయాలని తెలిపారు.

నరహరిని సత్కరించిన ఎమ్మెల్యే రాందాస్‌నాయక్

సిమెంటు బల్లల ఏర్పాటుపై వివాదం

సత్తుపల్లి, న్యూస్‌టుడే : సత్తుపల్లి విద్యుత్తుశాఖ డివిజనల్ కార్యాలయం పక్కన ఉన్న ప్రభుత్వ స్థలంలో సిమెంటు బల్లలను స్థానికులు ఏర్పాటు చేస్తుండగా పురపాలక టీపీవో భాస్కర్ శనివారం అడ్డుకోవడంతో వివాదం నెలకొంది. రెండో వార్డు కౌన్సిలర్ వీరపనేని రాధిక పేరుతో రెండు సిమెంటు బల్లలు స్థానికులు ఏర్పాటు చేశారు. గతంలో ఆప్రాంతంలో అక్రమంగా దుకాణాలు ఏర్పాటు చేయగా కోర్టు ద్వారా తొలగించారు. ఆ ప్రాంతం ఆక్రమణకు గురవకుండా బల్లలు వేస్తున్నామని వారు చెప్పడంతో ఆ బాధ్యత మున్సిపాలిటీ తీసుకుంటుందని టీపీవో బదులిచ్చారు. దీంతో ఆ బల్లలను స్థానికులు అక్కడి నుంచి తీసివేశారు. అంతేగాక గతంలో దుకాణాలకు సంబంధించిన ఇతర సామగ్రినీ తొలగించారు.

రోడ్డు ప్రమాదంలో నలుగురికి గాయాలు

వేంసూరు, న్యూస్‌టుడే: సదాశివపేట సమీపంలో గ్రీన్‌ఫీల్డ్ హైవేపై శనివారం తెల్లవారుజామున జరిగిన రోడ్డు ప్రమాదంలో నలుగురు గాయపడ్డారు. రాజమండ్రి వైపు నుంచి హైదరాబాద్ వెళుతున్న లారీని ఓవర్‌టేక్ చేసే ప్రయత్నంలో కారు అదుపు తప్పి డివైడర్‌ను ఢీకొంది. ఈ ప్రమాదంలో కారు తీవ్రంగా దెబ్బతినగా అందులోని నలుగురు స్వల్ప గాయాలతో బయటపడ్డారు. వారిని 108 వాహనంలో సత్తుపల్లి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. గాయపడిన వారిలో కిరణ్‌కుమార్, సంపత్, వంశీ, దశరథ్ ఉన్నారు.

ద్విచక్ర వాహనాలు ఢీకొని ఇద్దరికి..

వేంసూరు, న్యూస్‌టుడే: కల్లూరుగూడెం వద్ద శనివారం మధ్యాహ్నం రెండు ద్విచక్ర వాహనాలు ఢీకొన్నాయి. ఈ ప్రమాదంలో మందపాటి సత్యనారాయణరెడ్డి, కంటే కిరణ్ గాయపడ్డారు. క్షతగాత్రులను 108లో సత్తుపల్లి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.

డ్రైనేజీలో పడి వ్యక్తికి..

సత్తుపల్లి, న్యూస్‌టుడే: గంగారంలో షేక్ నూర్‌అహ్మద్ అనే వ్యక్తి శనివారం పొలం పనులు ముగించుకుని ద్విచక్ర వాహనంపై ఇంటికి వస్తుండగా వాహనం అదుపుతప్పి డ్రైనేజిలోకి దూసుకుపోయింది. నూర్‌అహ్మద్ తలకు బలమైన గాయమవడంతో 108లో సత్తుపల్లి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.

అటవీశాఖ ఏవోపై కోతుల దాడి

సత్తుపల్లి, న్యూస్‌టుడే: అటవీశాఖ డివిజనల్ కార్యాలయం అడ్మినిస్ట్రేటివ్ అధికారి వీవీ స్వామిపై కోతులు అకస్మాత్తుగా దాడి చేయడంతో తీవ్రంగా గాయపడ్డారు. స్థానిక కార్యాలయానికి వస్తున్న సమయంలో చెట్లపై ఉన్న కోతులగుంపు అకస్మాత్తుగా ఆయనపై దూకి దాడిచేశాయి. ఈ దాడిలో తీవ్రంగా గాయపడిన ఎల్లయ్యను సత్తుపల్లి వైద్యశాలకు తరలించి చికిత్స అందిస్తున్నారు.

నత్తనడకనే.. ఓపెన్ జిమ్ పనులు..!

మధిర, న్యూస్‌టుడే

మధిరలోని టీవీఎం ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో మూడు నెలల కిందట పురపాలక సంఘం ఆధ్వర్యంలో ప్రారంభించిన ఓపెన్ జిమ్ పనులు నత్తనడకనే సాగుతున్నాయి. విద్యార్థులతోపాటు మధిర పట్టణంలోని యువతీ యువకుల కోసం ఈ పాఠశాల ఆవరణలో ఓపెన్ జిమ్ నిర్మించేందుకు మున్సిపాలిటీ పాలకవర్గం ఆమోదం తెలిపింది. దాదాపు రూ.17 లక్షలతో జిమ్ ఏర్పాటు పనులను స్థానికంగా ఉన్న ఓ గుత్తేదారుకు అప్పగించారు. ఈ పనులు ప్రారంభమై మూడు నెలలు కావస్తున్నా.. ముందుకు సాగటం లేదు. ప్లాట్‌ఫారంపై టైల్స్ ఏర్పాటు చేశారు. వీటిపై జిమ్‌కు సంబంధించిన పరికరాలు అమర్చాల్సి ఉంది. దాదాపు 20 రకాల పరికరాలను ఈ ప్లాట్‌ఫాంపై అమర్చాల్సి ఉంది. ఇందులో స్త్రీ, పురుషుల తోపాటు పిల్లలు వ్యాయామం చేసేందుకు పరికరాలను ఏర్పాటు చేయాల్సి ఉంది.

టీవీఎం స్కూల్ ఆవరణలో అసంపూర్తి పనులతో ఓపెన్ జిమ్

● ఉదయం, సాయంత్రం వేళల్లో పట్టణానికి చెందిన దాదాపు 150 మందికి పైగా ఈ పాఠశాల ఆవరణలో వాకింగ్ చేస్తుంటారు. ఈ ఓపెన్ జిమ్ పనులు పూర్తయితే వీరందరికి ఎంతో ఉపయోగకరంగా ఉంటుంది. వెంటనే ఓపెన్ జిమ్ పనులను పూర్తి చేయించాలని వాకర్స్ క్లబ్ సభ్యులు, విద్యార్థులు కోరుతున్నారు. దీనిపై గుత్తేదారు ఫణిని 'న్యూస్‌టుడే' వివరణ కోరగా జిమ్‌కు సంబంధించి పరికరాలు తెచ్చి రెండు రోజుల్లో పనులను పూర్తి చేసి మున్సిపాలిటీకి అప్పగించనున్నట్లు తెలిపారు.

(c) eenadu

ఖమ్మం

• ఖమ్మం • పాలేరు

'ఈనెల 31న సభకు తరలిరండి'

ఖమ్మం కమాన్‌బజార్, న్యూస్‌టుడే: ఈనెల 31న ఖమ్మం మూడో పట్టణంలో నిర్వహించనున్న సభకు కాంగ్రెస్ శ్రేణులు పెద్ద సంఖ్యలో తరలిరావాలని నేతలు పిలుపునిచ్చారు. ఖమ్మంలోని మంత్రి క్యాంపు కార్యాలయంలో శనివారం సన్నాహక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కార్పొరేషన్ కాంగ్రెస్ డీసీసీ అధ్యక్షుడు నాగండ్ల దీపక్ చౌదరి అధ్యక్షతన జరిగిన సమావేశంలో రాష్ట్ర నాయకుడు తుమ్మల యుగంధర్, సాధు రమేశ్‌రెడ్డి, కమర్తపు మురళి, గ్రంథాలయ సంస్థ ఛైర్మన్ ఎండీ ఖాదర్‌బాబా, మార్కెట్ కమిటీ ఛైర్మన్ యరగర్ల హనుమంతరావు, ఏ బ్లాక్ అధ్యక్షుడు బాలగంగాధర్ తిలక్ మాట్లాడారు. మూడో పట్టణ ప్రాంతంలో కాటన్ మార్కెట్ నుంచి శ్రీనివాసనగర్ వరకు రూ.12 కోట్లతో నిర్మించనున్న రహదారి ప్రారంభోత్సవానికి మంత్రి తుమ్మల నాగేశ్వరరావు హాజరవుతారని తెలిపారు.

నందమూరి హరికృష్ణ వర్ధంతి

ఖానాపురం హవేలి, న్యూస్‌టుడే: తెదేపా నేత, రాజ్యసభ మాజీ సభ్యుడు నందమూరి హరికృష్ణ వర్ధంతిని తెలుగుదేశం పార్టీ ఖమ్మం జిల్లా కార్యాలయంలో శనివారం నిర్వహించారు. ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. పార్టీ ఖమ్మం మాజీ ప్రధాన కార్యదర్శి కేతినేని హరీశ్‌చంద్ర, మీగడ రామారావు, చింతనిప్పు నాగేశ్వరరావు, మల్లంపాటి రాము, తాళ్లూరి నారాయణరావు తదితరులు పాల్గొన్నారు.

మేమున్నాం.. మీకు తోడుగా..

ఖమ్మం: 93944 50199
80085 52623
పాలేరు: 80085 73661
ఏదులాపురం: 96668 66875

సమస్య: ముస్తఫానగర్‌లో దోమల బెడద అధికంగా ఉంది. మామిళ్లగూడెం రైల్వే అండర్ బ్రిడ్జి కింద మురుగు నీరు చేరడంతో ఇబ్బందిగా ఉంది:

- ఎం.వెంకటరామారావు, నాగమణి

సమాధానం: ముస్తఫానగర్‌లో ఫాగింగ్ చేసేందుకు అవసరమైన చర్యలు తీసుకుంటాం. ఆర్‌యూబీ కింద నీరు తొలగించేందుకు చర్యలు తీసుకుంటున్నాం:

- శంకర్, పారిశుద్ధ్య పర్యవేక్షకుడు

– ఖమ్మం కార్పొరేషన్, న్యూస్‌టుడే

సమర్థంగా పారిశుద్ధ్య పనుల నిర్వహణ

ఖమ్మం కార్పొరేషన్, న్యూస్‌టుడే

నగరపాలకంలో పారిశుద్ధ్య పనులు సమర్థంగా నిర్వహించేందుకు చర్యలు తీసుకోవాలని కమిషనర్ అభిషేక్ అగస్త్య పర్యవేక్షకులను ఆదేశించారు. పారిశుద్ధ్య పర్యవేక్షకులు నగరంలో నిర్వహిస్తున్న పనులపై సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఇంటింటి నుంచి చెత్త సేకరణ వందశాతం జరిగేలా చర్యలు తీసుకోవాలన్నారు. ఖాళీ స్థలాల విషయంలో సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని, రోజుకు పది నుంచి 20 స్థలాలు శుభ్రం చేసేలా ప్రణాళికలు రూపొందించుకోవాలని చెప్పారు. పారిశుద్ధ్య సమస్యను వెంటనే పరిష్కరించేందుకు క్విక్ రెస్పాన్స్ బృందాన్ని ఏర్పాటు చేసుకోవాలని ఆదేశించారు. ప్రతి పర్యవేక్షకుడు తన డివిజన్‌లో ప్రతిరోజు రెండు ప్రాంతాల్లో గ్యాంగ్‌వర్క్ పనులు చేపట్టాలన్నారు.

నగరపాలక సంస్థ ట్రాక్టర్లకు ఫ్యూయల్ సెన్సార్‌లు ఏర్పాటు చేస్తున్న సిబ్బంది

వాహనాలకు ఫ్యూయల్ సెన్సార్లు

నగరపాలక సంస్థలో చెత్తను తరలించే అన్ని వాహనాలకు ఫ్యూయల్ సెన్సార్‌లు ఏర్పాటు చేసినట్టు కమిషనర్ అభిషేక్ అగస్త్య తెలిపారు. ఇప్పటి వరకు 30 వాహనాలకు కేటాయించగా, శనివారం అన్ని వాహనాలకు ఏర్పాటు చేసినట్టు వెల్లడించారు. తద్వారా డీజిల్ పరిమాణాన్ని పర్యవేక్షించడంతో పాటు, ఇంధన వృథాను అరికట్టే అవకాశం ఉంటుందన్నారు.

మున్నేరులో చెత్త వేసినందుకు జరిమానా

28వ డివిజన్ ప్రకాష్‌నగర్ మున్నేరు బ్రిడ్జి సమీపంలో ఓ ప్రైవేటు చెత్త ట్రాక్టర్ చెత్త వేయడంతో యజమానికి రూ.2000 జరిమానా విధించారు. నిబంధనలు ఎవరు ఉల్లంఘించినా జరిమానాలు తప్పవన్నారు. రహదారులపై, విద్యుత్ నియంత్రికల వద్ద చెత్త వేయవద్దని హెచ్చరించారు.

తప్పు ఎవరిది.. శిక్ష ఎవరికి..!

★ 'ఓటర్ల జాబితాలో పేర్లు నమోదు చేసింది ఎవరు... అందులో తమ పేర్లలో అక్షర దోషాలు.. తండ్రి పేర్లలో పూర్తిగా తప్పులు నమోదు చేసింది ఎవరు.. వాటిని మేము ఎలా సరి చేసుకోవాలో తెలియడం లేదు.. మా దగ్గర ఆధార్ తప్ప ఇతర పత్రాలు లేవు. ఇవ్వకపోతే ఓట్లు తొలగిస్తారా?' అంటూ పలువురు ఓటర్లు అధికారులతో ఓ పోలింగ్ కేంద్రంలో వాగ్వాదానికి దిగారు.

★ ఈ తప్పులను సవరించుకునేందుకు నా దగ్గర ఎటువంటి పత్రాలు లేవు. నాకు అసలు ఓటు అవసరం లేదని మరో ఓటరు అధికారులకు అల్టిమేటం జారీ చేశారు.

★ మేము అన్ని రకాల పత్రాలు సరిగ్గానే ఇచ్చాం.. అక్షర దోషాలకు మేము కారణంగా కాదు. వీటిని సవరించాల్సిన బాధ్యత అధికారులదే.. లేని పక్షంలో న్యాయస్థానాన్ని ఆశ్రయిస్తామని మరో ఓటరు అధికారులతో వాగ్వాదానికి దిగారు.

ఖమ్మం కార్పొరేషన్, న్యూస్‌టుడే

ఖమ్మం నియోజకవర్గం పరిధిలో శనివారం నుంచి ప్రారంభమైన అనామలిస్ జాబితాలోని ఓటర్ల విచారణ కొన్ని ప్రాంతాల్లో తీవ్ర వాగ్వాదాలకు దారి తీసింది. ఎన్నికల సంఘం ప్రతిపాదించిన రుజువు పత్రాలు అనేక మంది ఓటర్ల వద్ద లేకపోవడం సమస్యగా మారింది. మరోసారి విచారణకు హాజరయ్యే అవకాశం ఉందని, అప్పటికైనా అవసరమైన పత్రాలు తీసుకొని రావాలని అధికారులు ఓటర్లకు సూచిస్తున్నారు. పెళ్లికి ముందు పుట్టింటి పేరు.. పెళ్లి తరువాత అత్తింటి పేరు సర్వసాధారణమే అయినప్పటికి దానికి రుజువు పత్రాలు కావాలని అధికారులు కోరుతున్నారు. పెళ్లి రిజిస్ట్రేషన్ చేయించుకోని వారు పెళ్లి ముందు ఒక పేరు.. పెళ్లి తరువాత మరో పేరు పెట్టుకున్న వారికి ఇబ్బందులు తప్పడం లేదు. వారిద్దరు ఒకరేనన్న ధ్రువపత్రం వారి వద్ద లేకపోవడంతో వారికి ఏం చేయాలో అంతు చిక్కడం లేదు.

విచారణకు 6 వేల మంది హాజరు

నియోజకవర్గంలోని 361 పోలింగ్ కేంద్రాల పరిధిలో తొలిరోజు నిర్వహించిన విచారణకు 6 వేల మందికి పైగా హాజరైనట్టు అధికారులు పేర్కొంటున్నారు. విచారణకు హాజరు కానివారు ఈనెల 11 వరకు నిర్వహించే విచారణకు ఎప్పుడైనా హాజరు కావచ్చని, వయోవృద్ధులు, దివ్యాంగులకు, తీవ్ర అనారోగ్యంతో ఉన్నవారి కుటుంబ సభ్యులు అవసరమైన పత్రాలు తీసుకొని విచారణకు హాజరు కావచ్చని అధికారులు పేర్కొంటున్నారు. మ్యాపింగ్ కాని ఓటర్లకు ఆదివారం నుంచి నోటీసులు జారీ చేయనున్నట్టు అధికారులు తెలిపారు.

నగరంలోని ఓ పోలింగ్ కేంద్రంలో అధికారుల చుట్టూ చేరిన ఓటర్లు

స్టేడియంలో క్రీడా దినోత్సవం

ఖమ్మం క్రీడలు, న్యూస్‌టుడే: జాతీయ క్రీడా దినోత్సవాన్ని శనివారం ఖమ్మం సర్దార్ పటేల్ స్టేడియంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన పరుగులో క్రీడాధికారులు, క్రీడా సంఘాల ప్రతినిధులు, క్రీడాకారులు పాల్గొన్నారు. అనంతరం నిర్వహించిన సభా కార్యక్రమంలో డీవైఎస్ఓ సునీల్‌రెడ్డి మాట్లాడారు. ఉన్న వసతులు, సాధించిన ఫలితాలను వివరించారు. అనంతరం పోటీల్లో గెలుపొందిన విజేతలకు పతకాలు అందజేశారు. శిక్షకులను సత్కరించారు. పదేళ్లలోపు చిన్నారులు జాతీయ జెండాలు చేతపట్టి సందడి చేశారు. జాతీయ క్రీడా దినోత్సవ కార్యక్రమాన్ని మూడు రోజులు ఘనంగా నిర్వహించాలనే ఆదేశాలు ఉన్నాయి. అందుకు తగ్గట్టుగా నిధులు అందలేదని సమాచారం. దీంతో ఎక్కువ భారం పడకుండా ఇప్పుడున్న శిక్షణ ప్రాంగణాల్లో ఉన్నవారు ఉన్నంత మందికి పోటీలు నిర్వహించుకోమని చెప్పడంతో ఆ స్థాయిలోనే అలా ముగించేశారు.

ధ్యాన్‌చంద్‌కు ఘన నివాళి

ఖమ్మం క్రీడలు, న్యూస్‌టుడే: దివంగత అంతర్జాతీయ హాకీ దిగ్గజం ధ్యాన్‌చంద్ జయంతిని జాతీయ క్రీడా దినోత్సవంగా జరుపుకొంటున్న సంప్రదాయం కొనసాగుతోంది. నగరంలోని పలు విద్యాలయాల్లో క్రీడా దినోత్సవాలు శనివారం నిర్వహించారు. హార్వెస్ట్ హైస్కూల్, కృష్ణవేణి స్కూల్, సర్వజ్ఞ స్కూల్, శ్రీచైతన్య స్కూల్, న్యూవిజన్ స్కూల్, స్టెమ్ స్పార్క్ రెజోనెన్స్ స్కూళ్లలో విద్యార్థులకు ఆటల పోటీలు నిర్వహించారు. ఉత్తమ క్రీడాకారులను సత్కరించారు. ఈ సందర్భంగా ధ్యాన్‌చంద్ చిత్రపటం వద్ద పూలు జల్లి నివాళులర్పించారు.

కట్ట రోడ్డుతో కష్టాలు

వేపకుంట్లలోని చెరువు కట్టపై రహదారి గుంతలు పడి ప్రమాదకరంగా తయారైంది. వీవీపాలెం-మంచుకొండ రోడ్డు అభివృద్ధిలో భాగంగా వేపకుంట్ల గ్రామాన్ని ఆనుకుని ఉన్న ఈ చెరువు కట్టను అభివృద్ధి చేస్తామని చెబుతున్నా పనులు మాత్రం జరగడం లేదు. చెరువు కట్టపై సింగిల్ లైన్‌గా వంకరటింకరగా ఉండే ఈ మార్గంలో తరచూ ప్రమాదాలు జరుగుతున్నాయి. ఈ కట్ట మీదుగా గ్రామ రైతులతోపాటు, పరిసర గ్రామాల ప్రజలు రాకపోకలు సాగిస్తుంటారు. కట్టను విస్తరించి రహదారిని అభివృద్ధి చేయాలని గ్రామస్థులు, వాహనదారులు కోరుతున్నారు. – రఘునాథపాలెం, న్యూస్‌టుడే

మహిళా క్రికెటర్ల వివరాల సేకరణ

టీజీ-20 మహిళా క్రికెట్ లీగ్ నిర్వహించేందుకు హైదరాబాద్ వేదికగా సన్నాహాలు జరుగుతున్నాయి. ఇందుకోసం రాష్ట్రంలో బాలిక, మహిళా క్రికెటర్లు ఎందరు ఉన్నారు? వారిలో ప్రతిభావంతులు ఎందరు అనే లెక్క తేల్చే పనులు మొదలుపెట్టారు. ఓ సెలక్టర్ల బృందం శనివారం ఖమ్మం సర్దార్ పటేల్ స్టేడియానికి వచ్చింది. జిల్లా క్రికెట్ సంఘం తోడ్పాటుతో ఎంపికల ప్రక్రియను నిర్వహించారు. మొత్తం 35 మంది పాల్గొనగా వారిలో ఉన్న క్రికెట్ నైపుణ్యాన్ని సమీక్షించారు. అందరి పేర్లు నమోదు చేసుకున్నారు. వచ్చే ఏడాది నిర్వహించే మహిళా టీజీ-20 లీగ్ కోసం ప్రతిభాన్వేషణను కొనసాగిస్తున్నారు. – ఖమ్మం క్రీడలు, న్యూస్‌టుడే

మలుపు ప్రమాదకరం

నేలకొండపల్లి నుంచి చెరువుమాధారం వెళ్లే మార్గంలో ఉన్న మలుపు ప్రమాదకరంగా మారింది. రహదారి పక్కన ఉన్న చెట్ల కొమ్మలు పెరిగి గుబురుగా ఉండటంతో వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఆర్‌అండ్‌బీ రహదారుల పక్కన ఉన్న చెట్ల కొమ్మలు పెరిగి వాహనాలకు తగులుతున్నాయి. దగ్గరకు వచ్చే వరకు ఎదురుగా వచ్చే వాహనాలు కన్పించడంలేదు. అర్‌అండ్‌బీ అధికారులు స్పందించి కొమ్మలను తొలగించడంతో పాటు, రహదారుల పక్కన చెత్తాచెదారం లేకుండా శుభ్రం చేయించాలని వాహనదారులు కోరుతున్నారు. – నేలకొండపల్లి గ్రామీణం, న్యూస్‌టుడే

కుష్ఠువ్యాధి నివారణే లక్ష్యంగా పని చేద్దాం

ఖమ్మం కమాన్‌బజార్, న్యూస్‌టుడే: కుష్ఠువ్యాధి నివారణే లక్ష్యంగా వైద్య సిబ్బంది పని చేయాలని అదనపు డీఎంహెచ్ఓ డాక్టర్ ప్రవీణ ఆదేశించారు. ఖమ్మం ఐడీఓసీ భవనంలో శనివారం వ్యాధి నివారణ కార్యక్రమాల అమలుపై డిప్యూటీ డీఎంహెచ్ఓ వేణుమాధవ్‌తో కలిసి సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ... ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల పరిధిలో లెప్రసీ కేసుల నమోదుపై ప్రతి ఒక్కరూ దృష్టి సారించాలన్నారు. అనుమానిత కేసులను గుర్తించేందుకు చురుకైన పాత్ర పోషించాలని సూచించారు. అంగ వైకల్యంతో బాధపడుతున్న బాధితులను గుర్తించి వారికి అవసరమైన చికిత్సలు ఇప్పించాలన్నారు. పారా మెడికల్ ఆఫీసర్ మల్లయ్య, ఫిజియోథెరపిస్ట్ భద్రు, డీపీఎంఓలు శాస్త్రి, కృష్ణమూర్తి, కృష్ణ, వినోద్‌కుమార్, పీహెచ్‌సీ లెప్రసీ నోడల్ ఆఫీసర్లు పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న ప్రవీణ, చిత్రంలో వేణుమాధవ్

ఒత్తిడిని జయిస్తేనే విజయం

ఖమ్మం విద్యావిభాగం, న్యూస్‌టుడే: విద్యార్థులు మానసిక ఒత్తిడిని తట్టుకోగలిగినప్పుడే లక్ష్యాలను చేరుకోగలుగుతారని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డి.రామారావు అన్నారు. నయాబజారు ప్రభుత్వ జూనియర్ కళాశాలలో 'మానసిక ఒత్తిడి-అధిగమించటం ఎలా' అనే అంశంపై శనివారం నిర్వహించిన అవగాహన సదస్సులో మాట్లాడారు. ప్రోగ్రాం అధికారి అరుణ, శ్రీదేవి, సోహెల్, ప్రిన్సిపల్ ధనమ్మ తదితరులు పాల్గొన్నారు.

మాదకద్రవ్యాల దుష్ప్రభావాలపై అవగాహన

ఖమ్మం నేరవిభాగం, న్యూస్‌టుడే: మాదకద్రవ్యాల దుష్ప్రభావాలపై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని ఖానాపురం హవేలి ఇన్‌స్పెక్టర్ భానుప్రకాశ్ విద్యార్థులకు సూచించారు. మాదకద్రవ్యాలకు దూరంగా ఉండి ఆరోగ్యకరమైన భవిష్యత్తును నిర్మించుకోవాలన్నారు. నగరంలోని పాండురంగాపురం, బల్లేపల్లి ప్రాంతాల్లోని పలు పాఠశాలల్లో విద్యార్థులకు, సిబ్బందికి హవేలి పోలీసుల ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమం శనివారం నిర్వహించారు. విద్యార్థులకు సురక్షితమైన, మాదకద్రవ్యాల రహిత వాతావరణాన్ని కల్పించడంతోపాటు, స్థానిక సమాజంలో అప్రమత్తతను పెంపొందించడమే ఈ కార్యక్రమ ప్రధాన ఉద్దేశమన్నారు. శిక్షణ పొందిన నార్కోటిక్ డాగ్ స్క్వాడ్‌తో పాఠశాలల పరిసర ప్రాంతాల్లో, ప్రాంగణానికి సమీపంలోని దుకాణాలను క్షుణ్ణంగా తనిఖీ చేశారు.

అనిల్‌రెడ్డికి గౌరవ డాక్టరేట్ ప్రదానం

ఖమ్మం విద్యావిభాగం, న్యూస్‌టుడే: ఖమ్మం నగరానికి చెందిన సామాజిక సేవకుడు, ది రే ఆఫ్ హోప్ స్వచ్ఛంద సంస్థ అధ్యక్షుడు గట్ల అనిల్‌రెడ్డి సేవలను గుర్తించి శనివారం పాండిచ్చేరిలో గౌరవ డాక్టరేట్ అందజేశారు. అమెరికాలోని న్యూజెర్సీలో ఉన్న యునైటెడ్ అమెరికన్ యూనివర్సిటీ ఫర్ లీడర్‌షిప్ అండ్ ఎక్స్‌లెన్స్ డైరెక్టర్, తమిళనాడు మాజీ న్యాయమూర్తి కె.వెంకటేశన్ చేతుల మీదుగా ఈ అవార్డు అందుకున్నారు.

పేపర్ లీకేజీపై విచారణ చేపట్టాలి: మాస్‌లైన్

మాట్లాడుతున్న మాస్‌లైన్ నాయకులు

ఏదులాపురం(ఖమ్మం గ్రామీణం), న్యూస్‌టుడే: పబ్లిక్ సర్వీస్ కమిషన్ పరీక్ష పేపర్ లీకేజీపై విచారణ చేపట్టాలని సీపీఐఎంఎల్ మాస్‌లైన్ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు గోకినేపల్లి వెంకటేశ్వరరావు డిమాండ్ చేశారు. శనివారం ఎంవీపాలెంలో నిర్వహిస్తున్న మాస్‌లైన్ జిల్లా రాజకీయ శిక్షణ తరగతులను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ... దేశవ్యాప్తంగా ప్రజలను ఆలోచింపజేసిన సంఘటన జెన్-జీ ఉద్యమాన్ని స్ఫూర్తిగా తీసుకొని ఉద్యమాలను నిర్మించాలన్నారు. వ్యవసాయ రంగాన్ని కార్పొరేట్ శక్తులకు కట్టబెడుతూ రైతులకు గిట్టుబాటు ధర రాకుండా తీవ్ర అన్యాయం చేస్తోందన్నారు. ఏడాదికి 2 కోట్ల ఉద్యోగాలు ఇస్తామని చెప్పి కేంద్ర ప్రభుత్వం మోసం చేసిందన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ రాష్ట్ర నాయకులు గుర్రం అచ్చయ్య, నాయకులు ఎం.హన్మేష్, పాలేరు డివిజన్ కార్యదర్శి బందెల వెంకయ్య, ఖమ్మం డివిజన్ కార్యదర్శి ఝాన్సీ పాల్గొన్నారు.

నింగిని తాకుతున్న నిత్యావసర ధరలు

ఖమ్మం మామిళ్లగూడెం, న్యూస్‌టుడే: దేశంలో నిత్యావసర వస్తువుల ధరలు నింగిని తాకుతున్నాయని, సామాన్యులు బతకలేని పరిస్థితి నెలకొందని తెలంగాణ మహిళా సమాఖ్య జిల్లా కార్యదర్శి ఏపూరి లతాదేవి తెలిపారు. ఖమ్మం గిరిప్రసాద్ భవన్‌లో శనివారం నిర్వహించిన మహిళా సమాఖ్య జిల్లా సమితి సమావేశంలో ఆమె మాట్లాడారు. భాజపా పాలనలో సంపన్న వర్గాలు మాత్రమే లబ్ధి పొందుతున్నాయని, పేద, మధ్య తరగతి ప్రజలకు సంక్షేమ పథకాల్లో కోత విధిస్తూ ఇబ్బందులకు గురి చేస్తున్నారని మండిపడ్డారు. భాజపా ప్రజావ్యతిరేక విధానాలను నిరసిస్తూ సీపీఐ ఆధ్వర్యంలో సెప్టెంబరు 1న దిల్లీలో చేపట్టనున్న మహాధర్నాలో మహిళలు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. సమావేశంలో జిల్లా అధ్యక్షురాలు బత్తినేని నీరజ, జిల్లా నాయకులు పోటు కళావతి, సీహెచ్.సీతామహాలక్ష్మీ, తాటి నిర్మల తదితరులు పాల్గొన్నారు.

పారిశుద్ధ్య విభాగంలో అంతర్గత మార్పులు

ఖమ్మం కార్పొరేషన్, న్యూస్‌టుడే: పారిశుద్ధ్య పర్యవేక్షకుల డివిజన్లలో మార్పులు చేస్తూ కమిషనర్ అభిషేక్ అగస్త్య శనివారం ఉత్తర్వులు జారీ చేశారు. ఐదు జోనల్ కార్యాలయాల పరిధిలో పారిశుద్ధ్య పర్యవేక్షకులకు డివిజన్లు కేటాయిస్తున్నట్టు ఉత్తర్వుల్లో పేర్కొన్నారు. వారికి కేటాయించిన డివిజన్లు, సర్కిల్స్ వివరాలు ఇలా ఉన్నాయి.

పారిశుద్ధ్య పర్యవేక్షకుని పేరు	సర్కిల్	కేటాయించిన డివిజన్లు	చరవాణి నెంబర్
షేక్ మినాజ్ అహ్మద్	జోన్-1	1,2,3,4,5,6,7,8,9,10,54,55 డంపింగ్ యార్డ్	70137 91293
పి. శంకర్	జోన్-2	11,12,13,14,15,19,20,21,22,23 జంతు సంరక్షణ కేంద్రం	79012 98255
కె. మల్లయ్య (ఇన్‌ఛార్జి)	జోన్-3	16,18,24,25,26,37,38,39,40,41,42 వాహనాల షెడ్డు	99591 02617
పి. వెంకటేశ్వర్లు (ఇన్‌ఛార్జి)	జోన్-4	43,44,45,49,50,51,52,53,56,57,58,59,60	79012 98257
కె. వెంకటేశ్వరరావు (ఇన్‌ఛార్జి)	జోన్-5	17,27,28,29,30,31,32,33,34,35,36,46,47,48	99493 22492

సమగ్ర ఓటర్ల జాబితా రూపకల్పన

కామేపల్లి, న్యూస్‌టుడే: సమగ్ర ఓటర్ల జాబితా రూపొందించేందుకు కృషి చేస్తున్నామని తహసీల్దార్ శ్రీనివాసరావు అన్నారు. పొన్నెకల్ రైతు వేదికలో సర్ కార్యక్రమంలో భాగంగా ఓటర్ల జాబితాలో తప్పు, ఒప్పుల సవరణకు చర్యలు చేపట్టారు. జాబితాలో ఓటర్ల వివరాలు ఏమైనా తప్పుగా ప్రచురితమైతే సమగ్ర వివరాలతో దరఖాస్తు అందించాలని తహసీల్దార్ సూచించారు.

న్యాయవాది మృతికి సంతాపం

ఎం.ఎస్.రాజు

ఖమ్మం న్యాయవిభాగం: కవిరాజ్‌నగర్‌కు చెందిన సీనియర్ న్యాయవాది, ఖమ్మం జిల్లా బార్ అసోసియేషన్ మాజీ అధ్యక్షుడు మాచిరాజు శోభనాద్రి రాజు(80) అనారోగ్యంతో శనివారం కన్నుమూశారు. ఇండియన్ ఎయిర్‌ఫోర్స్‌లో 12 ఏళ్లపాటు టెక్నీషియన్‌గా పని చేశారు. పదవీ విరమణ అనంతరం న్యాయవిద్య పూర్తి చేశారు. బార్ అధ్యక్షుడు యడ్లపల్లి రమేశ్, కార్యదర్శి కొప్పుల రవికుమార్, బార్ కౌన్సిల్ సభ్యులు తదితరులు నివాళి అర్పించారు.

సీనియర్ వైద్యాధికారికి సన్మానం

ఖమ్మం కమాన్‌బజార్: ఆర్టీసీ సీనియర్ వైద్యాధికారి గిరీశ్ 31న ఉద్యోగ విరమణ చేయనున్నారు. ఖమ్మం రీజియన్‌లో వైద్యాధికారిగా సుదీర్ఘకాలం పని చేసిన ఆయనకు నూతన బస్టాండ్‌లో శనివారం ఆర్టీసీ కార్మిక సంఘాల ఆధ్వర్యంలో సన్మాన కార్యక్రమం నిర్వహించారు. శాలువాలు, జ్ఞాపికలతో సత్కరించారు. ఆర్ఎం సరిరాం, డిప్యూటీ ఆర్ఎం మల్లయ్య, డీఎం శివప్రసాద్, మాజీ కార్పొరేటర్ కమర్తపు మురళి, గిరీశ్ సతీమణి వరలక్ష్మి, కూతురు త్రిభువన పాల్గొన్నారు.

గిరీశ్ దంపతులను సన్మానిస్తున్న ఆర్టీసీ ఉద్యోగులు

క్రీడాకారుడు చరణ్‌కు అభినందన

ఖమ్మం క్రీడలు, న్యూస్‌టుడే: ఇటీవల వరంగల్‌లో జరిగిన రాష్ట్రస్థాయి అథ్లెటిక్స్ పోటీలో కృష్ణవేణి జూనియర్ కళాశాల క్రీడాకారుడు వి.చరణ్ రజత పతకం సాధించాడు. శనివారం కళాశాలలో జరిగిన కార్యక్రమంలో కళాశాల డైరెక్టర్ యార్లగడ్డ వెంకటేశ్వర్లు, ప్రిన్సిపల్ వెంకన్న అభినందించారు.

సీపీఐ జిల్లా సమితి సభ్యుడిగా గోపి

ఏదులాపురం, న్యూస్‌టుడే: సోషల్ మీడియా వేదికగా యువతను సమీకరించడంలో కీలక పాత్ర పోషించిన రెబ్బ గొండ్ల గోపిని సీపీఐ జిల్లా కమిటీ సభ్యుడిగా తీసుకున్నట్లు పార్టీ వర్గాలు తెలిపాయి. శనివారం గిరిప్రసాద్ భవన్‌లో జరిగిన అఖిల భారత యువజన సమాఖ్య జిల్లా కార్యవర్గ సమావేశంలో జిల్లా కమిటీ సభ్యుడిగా ఆయన ఎన్నికయ్యారు.

చికిత్స పొందుతూ మహిళ దుర్మరణం

ఏదులాపురం, న్యూస్‌టుడే: ఇంటి పక్క వ్యక్తి దాడిలో తీవ్రంగా గాయపడి చికిత్స పొందుతూ ఓ మహిళ మృతి చెందిన ఘటన ఖమ్మం గ్రామీణ పోలీసు స్టేషన్‌లో చోటు చేసుకుంది. మున్సిపాలిటీలోని గుర్రాలపాడుకు చెందిన షేక్ జాన్‌బీపై పక్కింటి గడ్డం రామయ్య, భార్య కలమ్మ మంగళవారం కర్రలతో దాడికి పాల్పడ్డ విషయం తెలిసిందే. తలకు బలమైన గాయం కావడంతో చికిత్స పొందుతున్న ఆమె శనివారం మృత్యువాత పడినట్లు సీఐ ముష్కరాజు తెలిపారు. దాడికి పాల్పడిన వారిని కేసు నమోదైన రోజే రిమాండ్‌కు తరలించినట్లు తెలిపారు

తిరుమలాపురంలో చోరీ

నేలకొండపల్లి గ్రామీణం, న్యూస్‌టుడే: తిరుమలాపురం సమీపంలో చెరువుమాధారం క్రాస్ రోడ్డు వద్ద కూల్ డ్రింక్ దుకాణంలో గుర్తు తెలియని వ్యక్తులు చోరీకి పాల్పడ్డారు. చెరువుమాధారానికి చెందిన మేరీ శుక్రవారం చెరువుమాధారం వెళ్లింది. గుర్తు తెలియని వ్యక్తులు ఇంట్లోని బీరువాలో ఉంచిన తులం బంగారు గొలుసు, మూడు తులాల వెండి వస్తువులు, రూ.18 వేల నగదును ఎత్తుకెళ్లారు. మేరీ శనివారం వచ్చి చూడగా తాళం పగలగొట్టి ఉంది. ఈ మేరకు పోలీసులకు ఫిర్యాదు చేశారు.

పంటల నమోదు ప్రక్రియను వేగవంతం చేయండి

కూసుమంచి, న్యూస్‌టుడే: డిజిటల్ క్రాప్ సర్వే కార్యక్రమంలో భాగంగా చేపడుతున్న పంటల నమోదు ప్రక్రియను వేగవంతం చేయాలని జిల్లా వ్యవసాయాధికారి ధనసరి పుల్లయ్య సూచించారు. కూసుమంచి మండలంలోని గుర్వాయిగూడెంలో చేపడుతున్న కార్యక్రమాన్ని శనివారం ఆకస్మికంగా పరిశీలించారు. వాలంటీర్ వెంకటేశ్ చేపడుతున్న సర్వే తీరును పరిశీలించిన అనంతరం మాట్లాడారు. పంటల నమోదు ప్రక్రియలో పొరపాట్లకు తావివ్వకుండా జాగ్రత్తపడాలని సూచించారు. ఆత్మ పీడీ సరిత, కూసుమంచి ఏడీఏ రాజేశ్, రైతు శిక్షణ కేంద్రం ఏఓ అరుణజ్యోతి, మండల వ్యవసాయాధికారి రామడుగు వాణి పాల్గొన్నారు.

పంటల నమోదును పరిశీలిస్తున్న పుల్లయ్య

నష్టపోయిన రైతులను ఆదుకోండి

ఖమ్మం మామిళ్లగూడెం, న్యూస్‌టుడే: ఎల్‌నినో ప్రభావంతో నష్టపోయిన రైతులను రాష్ట్ర ప్రభుత్వం ఆదుకోవాలని సీపీఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యుడు పోతినేని సుదర్శన్ డిమాండ్ చేశారు. ఖమ్మం ఇందిరానగర్‌లోని సత్తెనపల్లి రామకృష్ణ భవన్‌లో శనివారం నిర్వహించిన సీపీఎం జిల్లా విస్తృతస్థాయి సమావేశంలో ఆయన మాట్లాడారు. జిల్లావ్యాప్తంగా వరి, పత్తి రైతులు ఎల్‌నినో ప్రభావంతో తీవ్రంగా నష్టపోయారని తెలిపారు. ప్రభుత్వం స్పందించి నష్టపోయిన రైతులను ఆదుకోవాలని, లేకుంటే రాష్ట్రవ్యాప్త ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు. 31న కలెక్టరేట్ ఎదుట నిర్వహించే మహాధర్నాను జయప్రదం చేయాలని కోరారు. సమావేశంలో సీపీఎం జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు, కార్యదర్శివర్గ సభ్యులు మాచర్ల భారతి, బండి రమేశ్, కల్యాణం వెంకటేశ్వరరావు, వై.విక్రమ్, యర్రా శ్రీనివాసరావు, మాదినేని రమేశ్ తదితరులు పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న సుదర్శన్

నత్తనడకన రహదారి పనులు

నేలకొండపల్లి గ్రామీణం, న్యూస్‌టుడే: మండలంలోని భైరవునిపల్లి క్రాస్ రోడ్డు నుంచి పైనంపల్లి, బోదులబండ మీదుగా కోనాయిగూడెం వరకు బీటీ రోడ్డును మంజూరు చేశారు. 2024 జులై నెలలో రూ.7.90 కోట్లతో రోడ్డు నిర్మాణ పనులకు మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి శంకుస్థాపన చేశారు. రెండేళ్లు గడిచినా పనులు మాత్రం నత్తనడకన సాగుతున్నాయి. పైనంపల్లి నుంచి బోదులబండ వరకు ఉన్న రహదారిపై మట్టిని పోసి వదిలేశారు. దానిపై కంకర పరచకపోవడంతో వర్షాలకు బురదమయంగా మారి రైతులు వెళ్లడానికి అవస్థలు పడుతున్నారు. అధికారుల పర్యవేక్షణ లోపంతో పాటు, కాంట్రాక్టర్లు సైతం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుండటంతో అభివృద్ధి పనులు ఏళ్ల తరబడి సాగదీస్తున్నారు. రహదారి పనులను వేగవంతంగా జరిగేలా చర్యలు తీసుకొని ఇబ్బందులు తొలగించాలని రైతులు కోరుతున్నారు.

పైనంపల్లి, బోదులబండ మధ్య మట్టి పోసి వదిలేసిన రోడ్డు



(c) eenadu